జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 170 హైదరాబాద్, సెప్టెంబరు 02 శనివారం 2023 8 పేజీలు వెల : 5.00

### గాంధీ మార్గంలో ఉద్యమించడం వల్లే ..

# తెలంగాణను సాధించగలిగాం

## మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత..

## వజ్రోత్సవాల ముగింపు సభలో కేసీఆర్





హైదరాబాద్: గాంధీ మార్గంలో.. రాజ్యాంగ పరిధిలో ఉద్యమించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందని, అహింసా పోరాటంతోనే గమ్యాన్ని ముద్దాడగలిగామని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు..హైదరాబాద్ హెచ్ఐసీసీలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన గాంధీ సినిమాను 35లక్షల మంది విద్యార్థులు, ఇతరులు చూసి ప్రభావితమయ్యారని తెలిపారు. గాంధీ చిత్రాన్ని ఈ తరం వారికి పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవటం మనందరి బాధ్యత అన్న సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనం నేటి తరానికి సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతామని తెలంగాణ ముఖ్యమంత్రి అభిలషించారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ, "కొన్ని వేల సంవత్సరాల క్రితమే ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచింది. విభిన్న సంస్కృతుల ప్రజలను స్వాతంత్రోద్యమం ఏకతాటిపై నిలిపింది. నేటికీ యావత్ ప్రపంచాన్ని గాంధీ సిద్ధాంతం ప్రభావితం చేస్తోంది. గాంధీజీ చూపించిన అహింసా మార్గంలోనే స్వాతంత్ర్యోద్యమం విజయతీరం చేరింది. (మిగతా 2లో..)

### అనూహ్యంగా..

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్




ఢిల్లీ: దేశవ్యాప్తంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతున్న వేళ అనూహ్యంగా వన్ నేషన్ - వన్ ఎలక్షన్ నినాదం తెరమీదకు వచ్చింది. ఎప్పుడు ఏమైనా జరగొచ్చన్న ఉద్దేశంతో అటు విపక్ష కూటమి ఇండియా కూడా ఎన్నికలకు సిద్ధమంటూ సవాల్ చేస్తోంది. ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమాలు చేయడంతో పాటు సీట్ల సర్దుబాటు చేసుకోవాలని కూటమి నిర్ణయించింది.దేశ రాజకీయాల్లోనూ అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 18 నుంచి ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఈ ప్రకటన వచ్చిన కొద్ది గంటల్లోనే వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు పెడతారంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. ఇదంతా నిజమా? అబద్ధమా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుండగానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీ కూడా ఏర్పాటు చేసింది. దీంతో అంతటా ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యమైన విషయాలు అంశాలు ఉన్నాయనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేశామన్న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వ్యాఖ్యలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి.

# తెలంగాణకు మరో భారీ పెట్టుబడి..

## ఎక్స్‌లో ట్వీట్ చేసిన కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో రూ. 934 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కార్నింగ్ కంపెనీ శుక్రవారం వెల్లడించింది. రాష్ట్రంలో గొరిల్లా గ్లాస్ తయారీ పరిశ్రమ పెట్టాలని కార్నింగ్ కంపెనీ నిర్ణయించింది. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదిరిందని మంత్రి కేటీఆర్ ఎక్స్?లో ట్వీట్? చేశారు. మెటీరియల్ సైన్సెస్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న కార్నింగ్ సంస్థ.. భారతదేశంలో మొట్టమొదటిసారిగా స్మార్ట్‌ఫోన్‌ల కోసం గొరిల్లా గ్లాస్‌ను తయారు చేయడానికి తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నందుకు సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సంస్థ ఏర్పాటుతో 800 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని కేటీఆర్ తెలిపారు.

## విధులు గూడూరులో..


## వైద్యం నర్సంపేటలో..

నర్సంపేట: ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వర్తించాల్సిన వైద్యుడు విధులు మరిచి తన సొంత క్లినిక్‌లో వైద్యం చేస్తున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు ఏరియా ఆసుపత్రిలో జరిగింది. గూడూరు ఏరియా ఆసుపత్రికి ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రేఖ రాజమ్మ అనే మహిళ వైద్యం కోసం రాగా.. వైద్యం అందించాల్సిన వైద్యులు ఎడ్ల రమేష్ అందుబాటులో లేడు. ఎక్కడికి వెళ్ళాడు అనేది ఆరా తీయగా.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న తన సొంత వైద్యశాలలో వైద్యం చేస్తూ ఉన్న పరిస్థితి.వైద్యం అందించాల్సిన వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో క్షతగాత్రులు చేసేదేమీ లేక వేరే ఆసుపత్రికి తరలిన దుస్తితి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మకం కలిగేలా అనేక కార్యక్రమాలు చేస్తూ నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే నానుడిని మరిచే పరిస్తితి తేస్తే అందుబాటులో ఉండాల్సిన వైద్యులు మాత్రం తమ స్వంత క్లినిక్ లపై ఉన్న శ్రద్ధ విధులపై లేకపోవడం కారణంగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నమ్మకం నీరుగారే దుస్తితి నెలకొంది.

# మా ప్రాంతాలకు పంపించండి..


## కన్నవారికి, పుట్టిన ఊరికి దూరంగా ఉండి ఇబ్బందులు పడుతున్నాం

## తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన హోంగార్డులు



ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన దాదాపు వెయ్యి మంది హోంగార్డులు తెలంగాణలో విధులలో చేరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అందులో 500 మంది వరకు తమ సొంత ప్రాంతాలకు వెళ్లాలని భావిస్తున్నారు.ఇదే విధంగా తెలంగాణకి చెందిన 300 మంది హోంగార్డులు సైతం ఆంధ్ర ప్రదేశ్ లో పనిచేస్తున్నారు . వీరిలో చాలామంది హోంగార్డులు తమ సొంత రాష్ట్రాలకు వెళ్లాలని అనుకుంటున్నారు . రాష్ట్రాలు విడిపోయి 10 సంవత్సరాలు గడుస్తున్న వారి సమస్య నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన హోంగార్డులు ప్రజా ప్రతినిధులను, అధికార పార్టీ నాయకులను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. కామెర వెంకటస్వామి, బ్యూరో, ప్రజా పాలన (మిగతా 2లో..)

# ఆదిత్య మిషన్ కు కౌంట్ డౌన్...




శ్రీహరికోట : మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో).. చంద్రయాన్-3తో చందమామపై ఉన్న రహస్యాలను ఛేదించే పనిలోపడిపోయిన ఇస్రో.. మరోవైపు సూర్యుడిపై సైతం ఫోకస్ పెట్టింది.. దీనికోసం PSLVC-57 రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది.. ఆదిత్య ఎల్ 1 పేరుతో నిర్వహిస్తున్న PSLVC-57 రాకెట్ ప్రయోగానికి ఈ రోజు కౌంట్‌డౌన్ ప్రారంభించింది. 24 గంటల కౌంట్‌డౌన్ ప్రక్రియ అనంతరం రేపు ఉదయం 11 గంటల 50 నిమిషాలకు రాకెట్‌ను ప్రయోగించనున్నారు శాస్త్రవేత్తలు ప్రయోగానికి సంబంధించిన ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ కేంద్రం నుంచి షార్‌కు తీసుకొచ్చి క్లీన్ రూమ్‌లో ఉంచి పలు కీలక పరీక్షలు నిర్వహించారు.

(మిగతా 2లో..)

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com

బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్.

బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.... కదలి రండి.....!

సభ్యులకు విజ్ఞప్తి

బ్యాంకులు బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం.
ఇప్పటికే 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందించింది.
లక్షలాది పేద బహుజనులను అధిక వడ్డీల నుండి విముక్తుల్ని చేయడానికి
బహుజన బ్యాంకు నిర్మాణ క్రమంలో మీరు సభ్యులుగా చేరండి.

స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.

బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!

జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్

సంప్రదించండి

హైదరాబాద్ 7660027682, 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205, 7660027696

## ఘనంగా ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోకవరం సెప్టెంబర్ 1 ప్రజా పాలన: గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ కే విద్యాసాగర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ 1956వ సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తేదీన సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభించబడిన ఎల్ఐసి సంస్థ. దినదిన అభివృద్ధి చెంది ఇప్పటికి 5 లక్షల కోట్ల నికర ఆస్తులు కలిగి,40 కోట్ల పాలసీదారులతో 2048 బ్రాంచీలు,15 70 సాటిలైట్ ఆఫీసులు,ఎనిమిది జోనల్ ఆఫీసులు,113 డివిజన్ ఆఫీసులు,ఒక లక్ష ఇరవై వేల మంది ఉద్యోగులతో, 13 లక్షల 50 వేల మంది ఏజెంట్లతో శాకోప,శాఖ లుగా విస్తరించి భారతదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఏకైక సంస్థ భారత జీవిత బీమా సంస్థని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి నడిపించిన ఎలిపే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఏడు రోజులు జరుగుతాయని,రెండవ తేదీన 300 మొక్కలు నాటే కార్యక్రమం,నాలుగవ తేదీన పాఠశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, ఐదవ రోజు గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం మరియు భారీ ర్యాలీ,ఏడవ రోజు ఆవిర్భావ దినోత్సవ ముగింపోత్సవం ఘనంగా జరుగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సంస్థలో 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తున్న పి చిన్నబ్బాయిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎం ఏ ప్రసన్నకుమార్, ఆఫీసర్లు స్వరాజ్యలక్ష్మి,వెంకటరావు,ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ చక్ర శ్రీను,సెక్రెటరీ విజయ్,అరసాల ఆనంద్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ బి సుదీర్ ప్రసాద్,పి దుర్గయ్య,చంద్రమౌళి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,చోడి శెట్టి గోపీనాథ్ గుప్తా,తలారి సూర్య ప్రకాష్ రావు, తాటికొండ సుబ్రమణ్యం, గోలి బాబ్జి,మనిముక్కల రామకృష్ణ,పడమటి నాగేశ్వరరావు,కరిబండి నాగేశ్వరరావు,మెప్పెల్లి జయరాజు మొదలైన ఏజెంట్లు పాల్గొన్నారు.

## అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ జాతీయ అవార్డుకు ఎంపిక!



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి .విజయ్ కుమార్ సారధ్యంలో పల్నాడు జిల్లాలోని అమరావతి మండలానికి చెందిన అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్స్ కు 2023 సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ మార్కెట్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కు జై విక్ ఇండియా జాతీయ అవార్డుకు ఎంపిక అయినట్లు తెలిపారు. అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ 2021 సంవత్సరములు మార్కెటింగ్ ప్రారంభించి ధాన్యం, చిరుధాన్యాలు, కూరగాయలు, పాలు, పెరుగు, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ విధానాలకు సంబంధించినటువంటి ఘనజీవామృతం, జీవామృతం, అజ్ఞాస్త్రం, పంచగవ్య, నీమాస్త్రం, పలు రకాల కషాయాలను రైతులకు అందజేయడం అదేవిధంగా ఆ గ్రామంలోని 450 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం విధానాలు పాటిస్తూ వరి, మిరప, కూరగాయలు పంటలను పండిస్తూ వారి వద్ద ఉన్న సేంద్రియ ఆహార ఉత్పత్తులను నేరుగా అత్తలూరు ఆర్గానిక్ కంపెనీ వారే కొనుగోలు చేసి మార్కెట్ చేయడం జరుగుతుంది. సెప్టెంబర్ 7వ తేదీన బయో ప్యాచ్ ఇండియా నేచురల్ ఎక్స్ ప్రో న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమానికి అత్తలూరు రైతు ఉత్పత్తి దారుల సంఘానికి అధ్యక్షులు అయిన జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి గారు ఈ జాతీయ అవార్డును న్యూ ఢిల్లీ లో స్వీకరించడం జరుగుతుందని పలనాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె .అమలుకుమారి పత్రికా ప్రకటనలో తెలిపారు.

## పెన్షన్ దారులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి: సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెన్షన్ దారులకు అండగా ఉంటూ కుటుంబ పెద్దగా వారిని ఆదుకుంటున్నారని సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాడు శివయ్య హర్షం వెలుబుచ్చారు. శుక్రవారం నాడు ఏర్పేడు సచివాలయంలో నూతన పెన్షన్లను పంపిణీ చేశారు ఏర్పేడు మండలంలో అత్యధికంగా మండల కేంద్రమైన ఏర్పేడులో 9 పెన్షన్లు మంజూరయ్యాయని శివయ్య తెలిపారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లను ఇవ్వడం కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని శివయ్య కొనియాడారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగూర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీ మార్గంలో ఉద్యమించడం వల్లే ..

# తెలంగాణను సాధించగలిగాం

(మొదటి పేజీ తరువాయి)

ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం అంటే హింసాత్మక ఆందోళన మాత్రమే అనే అభిప్రాయం ఉండేది. టీఆర్ఎస్ ను స్థాపించినప్పుడు అహింసాయుత ఉద్యమం ద్వారా రాజ్యాంగ పరిధిలో ఉద్యమించి విజయం సాధిస్తామని నేను నిండు మనసుతో స్పష్టంగా ప్రకటించా. మొదట కొందరు నాతో ఏకీభవించలేదు. రాను.. రాను నేను ఎంచుకున్న మార్గమే సరైందని అంగీకరించి వెంట నడిచారు. ప్రాణాన్ని పణంగా పెట్టి అయినా సరే లక్ష్యాన్ని సాధించాలి తప్ప అహింసా మార్గాన్ని వీడకూడదని నేను నిర్ణయించుకున్నా. ఆ నేపథ్యంలో నుంచి వచ్చిందే ఆమరణ నిరాహార దీక్ష ఆలోచన. స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటీష్ పాలనే బాగుందన్న ప్రబుద్ధుల వంటి వారు తెలంగాణ ఉద్యమ కాలంలోనూ ఉండే వారు. వారు తెలంగాణ వద్దు సమైక్య పాలనే ముద్దు అని నిస్సిగ్గుగా ప్రకటిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చాలా చేశారు. మన చిత్తశుద్ధి ముందు వారి ప్రయత్నాలు విఫలం కాక తప్పలేదు. విచిత్రం ఏంటంటే వాళ్లే ఇవాళ మనకు తెలంగాణ ఉద్యమం గురించి పాఠాలు చెప్పడానికి సిద్ధపడుతున్నారు. తెలంగాణ ఉద్యమం ఆదర్శవంతమైనట్టే.. తెలంగాణ పరి పాలన కూడా స్వాతంత్ర్య పోరాట ఆశయాలకు అనుగుణంగానే ఉంది. స్వతంత్ర భారతంలో ఏనాడూ లేని విధంగా వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించుకో గలిగాం. రైతు బంధు వంటి పథకాల ద్వారా రైతుల కళ్లల్లో వెలుగులు చూస్తున్నాం. గ్రామ స్వరాజ్యం, గ్రామ స్వయం పోషకత్వం దిశగా మనం ఎంతో దూరం ప్రయాణించగలిగాం. గ్రామీణ వృత్తులకు ప్రోత్సాహం ఇవ్వగలిగాం. గ్రామాలు సుసంపన్నంగా మారుతున్నాయి. ప్రజలందరికీ తాగునీరు కూడా ఇంతకాలం ప్రభుత్వాలు ఇవ్వలేకపోయాయి. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది. సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇవ్వడం లోనూ, రైతు కేంద్రంగా ప్రణాళికల రచన చేయడంలోనూ, గ్రామీణ ఆర్థిక వృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వెనుక గాంధీగారి ప్రభావమే ఉన్నది. భారత దేశం ఆత్మ గ్రామాల్లోనే ఉన్నదని గాంధీగారు పదే పదే చెప్పారు. ఆ మాటల ప్రేరణతోనే గ్రామీణ జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసుకుంటున్నాం. తెలంగాణ మోడల్ ఈరోజు దేశానికి దిక్సూచిగా నిలిచింది. ఈ అభివృద్ధి నమూనా ఇదే విధంగా కొనసాగిస్తూ సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతాం. మనది న్యాయ పథం.. మనది ధర్మ పథం. సకల జనుల సంక్షేమమే మనకు సమ్మతం" అని సీఎం కేసీఆర్ అన్నారు. అంతకు ముందు హెచ్ఐసీసీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం కేసీఆర్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు.

# మా ప్రాంతాలకు పంపించండి..



రాష్ట్రం విడిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది . పది సంవత్సరాల పండుగలు చేసుకుంటున్నాం. ఐనా ఉమ్మడి రాష్ట్రానికి చెందిన పలు సమస్యలు అలాగే పరిష్కారం కాకుండా ఉండిపోయాయి. అందులో ఉద్యోగుల సమస్య కూడా ఉండటం ప్రాధాన్యత సంచరించుకుంది. తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియామకాల నినాదం. ఆంద్ర ఉద్యోగులు వెళ్ళిపోతే తమకు కొలువులు వస్తాయని కేసిఆర్ చెప్పిండు, నిరుద్యోగులు నిరుద్యోగులు నమ్మింండ్రు . అందుకే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మనం వాళ్ళని వెళ్లగొట్టడం ఆటుంచితే మా ప్రాంతానికి బదిలీ చేయండి అని వారు మొరపెట్టుకున్న పంపించే పరిస్థితి లేకపోయింది.

**మా ప్రాంతాలకు దూరంగా పరేషాన్ అవుతున్నాం.**

ఉమ్మడి రాష్ట్రంలో కడప, కర్నూల్, శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాలకు చెందిన ఆంద్ర ప్రాంతానికి చెందిన దాదాపు వెయ్యి మంది హెూంగార్డు ఉద్యోగాలు దక్కించుకున్నారు. వారంతా నేడు తెలంగాణ రాష్ట్రం లో పనిచేస్తున్నారు. అందులో 500 మంది హెూంగార్డులు తమ సొంత రాష్ట్రానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. వీరు తెలంగాణలో స్థానికేతరులుగా ఇక్కడి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. 20 సంవత్సరాలు సర్వీస్ అక్కడే ఉంది కాబట్టి మీరు తెలంగాణ ప్రాంతం వాలే అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెపుతుంది. మీరు ఆంధ్రప్రదేశ్ లో పుట్టి పెరిగారు , అక్కడే చెందిన వారిని తెలంగాణ ప్రభుత్వం వారిని స్థానికులుగా గుర్తించడంలేదు. ఇటు పుట్టి పెరిగిన ప్రాంతంలో, అటు ఉద్యోగం చేస్తున్నా ప్రాంతంలో స్థానికేతరులు గా మిగిలిపోయి ఇబ్బందులు పడుతున్నామని హెూంగార్డులు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, గద్వాల్, సూర్యపేట తదితరాల జిల్లాలకు చెందిన 500 మంది హెూంగార్డులు ఆంధ్ర రాష్ట్రంలో పనిచేస్తున్నారు వీరు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

**మా ప్రాంతాలకు బదిలీ చేయండి, మాకు న్యాయం చేయండి**

తమని సొంత ప్రాంతాలకు బదిలీ చేసి న్యాయం చేయాలంటూ హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు నారాయణరెడ్డి, భాష, మోహన్ రెడ్డి, మధు తదితరులు రెండు రాష్ట్రాల ప్రభుత్వాల కు మొర పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్ర రాష్ట్రం నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆంధ్రప్రదేశ్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసి తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో వైయస్ఆర్సీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, జనసేన నాయకులకు వినతి పత్రాలు అందజేసిన హెూంగార్డులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ చెందిన మాజీ ఎంపీ వై. వి. సుబ్బారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్నేహం భావం తో ఉన్న నేపథ్యంలో హెూంగార్డులు సమస్యలు పరిష్కరిస్తారని ఆశిద్దాం.

# ఆదిత్య మిషన్ కు కౌంట్ డౌన్...

(మొదటి పేజీ తరువాయి)

సుమా రు 1475కిలోల బరువు కలిగిన ఆదిత్య- ఎల్1 ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ- సీ 57 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు. ఇందులోని పేలోడ్ల బరువు 244 కిలోలు కాగా.. మిగిలిన 1,231 కిలోలు ఉపగ్రహాన్ని సూర్యుడివైపు తీసుకెళ్లడా నికి అవసరమైన ద్రవ ఇంధనంతో నింపి ఉంటు-ంది. తొలుత ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్ఫర్ ఆర్బిట్లోకి ప్రవేశపెట్టిన తర్వాత భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రేంజియన్ పాయింట్-1(ఎల్-1)లోకి పంపడానికి 109 నుంచి 177 రోజులు పడుతోంది. అక్కడి నుంచి గ్రహణాలు తదితర అవరోధాలేవీ లేకుండా సూర్యుడిపై జరిగే మార్పు లను నిరంతరం పరిశోధిం చేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఉపగ్రహంలో ఆరు పేలోడ్లు అమర్చి పంపుతున్నారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్ల దూరం వరకు సూర్యుడి కరోనా విస్తరించి ఉంటుంది. ఈ కరోనాలో ఉష్ణో గ్రత దాదాపు 10 లక్షల డిగ్రీల కెల్విన్ డిగ్రీలు ఉంటు-ందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే సూర్యుడి అంతర్భాగ ఉష్ణోగ్రత 6 వేల కెల్విన్ డిగ్రీల వరకు ఉంటు-ందంటు-న్నారు. కరోనాలో వేడి విపరీతంగా పెరిగిపోతుండడానికి కారణం శాస్త్రవేత్తలకు అంతుబట్టడం లేదు . ఇక నేడు ప్రారంభమైన కౌంట్డౌన్ 24గంటలు ముగిసిన అనంతరం శనివారం ఉదయం 11. 50 గంటలకుఆదిత్య-ఎల్1 రోదసిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం ద్వారా సౌరగోళంలో గాలులు, జ్వాలలపై పరిశోధ నలు నిర్వహించనుంది. ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని రోదసి లోకి పంపి సౌర కరోనాతో పాటు- సూర్యుడి నుంచి ప్రసరించే అతి శక్తిమంతమైన కాంతి కిరణాల ప్రభావం, సౌర మండలంలోని గాలులపైనా అధ్యయనం చేయనున్నారు. సౌర తుఫాన్ల సమయంలో వెలువడే రేణువులతో భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు గతంలోనే అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో రేణువులతో పాటు- కాంతి మండలం (ఫొటోస్ఫియర్), వర్ణ మండలం (క్రోమోస్ఫియర్)లపై ఆదిత్య ఎల్-1తో అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరించనున్నారు. ఇదిఇలా ఉంటే ..ఆదిత్య ఎల్ 1 నమూనాతో ఇస్రో ఛైర్మన్, ఇతర శాస్త్రవేత్తలు చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీ మాతమ్మకు సారె సమర్పించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 01, (తిరుపతి రూరల్ మండలం): మంగళం సమీపంలోని విట్టగాంధీ పురంలో కొలువుదీరిన శ్రీ మాతమ్మకు శుక్రవారం సారె సమర్పించిన తుడా ఛైర్మెన్, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్ రెడ్డి, ఘనంగా స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు, భక్తులు. ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ప్రజలను చల్లగా చూడాలంటూ శ్రీ మాతమ్మని ప్రార్ధించిన తుడా ఛైర్మెన్.

## సత్తెనపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా ఈరోజు సత్తెనపల్లి పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు,తిరుమల శెట్టి మల్లేశ్వరి గారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ....పవన్ కళ్యాణ్ గారి అభిమానులు అంటే సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారని అందులో భాగంగానే ఈ రోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడొచ్చు అని తెలియజేశారు. ప్రతి వ్యక్తి కూడా రక్తదానంచేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు...అలాగే రేపు రెండవ తారీకు కూడా జనసేన పార్టీ సత్తెనపల్లి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో సిరిగిరి మణికంఠ, రాడ్ల శ్రీనివాసరావు, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి,తిరుమల శెట్టి సాంబ, తిరుమల శెట్టి గోపి, పోతంశెట్టి హరీష్ ,షేక్ కాజా, మాలపాటి సౌజన్య, పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామతో కొవ్వలి భేటీ



నరసాపురం, సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి) : అమెరికా నార్త్ కరోలినాలోని చార్లెట్ నగరంలో నరసాపురం పార్లమెంటు సభ్యుడు కనుమూరి రఘురామ కృష్ణంరాజు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని ఎంపీ రఘురామ కృష్ణంరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ తన చిరకాల మిత్రులు, శ్రేయోభిలాషులను కలుసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఎంపీ రఘురామ కృష్ణంరాజుతో కొవ్వలి రామ్మోహన్ నాయుడు చర్చించినట్లు రామ్మోహన్ నాయుడు కార్యాలయ వర్గాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యువకులు



శంకరపట్నం సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు శుక్రవారం కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కన్నాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కుమారస్వామి, మెట్టుపల్లి మాజీ సింగిల్ చైర్మన్ కాల్వ పాపిరెడ్డి, పలువురు యువకులు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరగా వారికి కవ్వంపల్లి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు ఎం.డి హిసామోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



శంకరపట్నం సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ విద్యా సంస్థల యజమాని గుర్రం వెంకటేష్, వాణి దంపతులు శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతము జరిపి శివాలయంలో అభిషేకం, బిల్వార్చన, ఆంజనేయ స్వామికి చందన ధారణం, తమలపత్ర మాలాధారణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు నాగయ్య, అభిషేక్, గ్రామస్తులు పాల్గొన్నారు

## మాతంగి సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన గజ్జెల కాంతం



తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్: తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మాతంగి సంపత్ నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల కాంతం శుక్రవారం సంపత్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, మాతంగి శంకర్, సిరిసిల్ల నర్సయ్య, సముద్రాల లక్ష్మణ్, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్: మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామం ఎంపీటీసీ సభ్యుడు పుప్పాల కనకయ్య కుమారుడు సతీష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ రసమయి బాలకిషన్ సతీష్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్



వేడిపల్లి, సెప్టెంబర్1 (ప్రజాపాలన ప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ దర్శించుకున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలతోపాటు డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో అత్తమామలు ఉన్నారు.

# ఘనంగా వాసవి వారోత్సవాలు ప్రారంభం



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : అంతర్జాతీయ వాసవి క్లబ్ ను స్థాపించిన కె సి గుప్తా జయంతి ఉత్సవం సందర్భంగా వాసవి వారోత్సవాలను మంచిర్యాల వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించే వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మంచిర్యాల వాసవి క్లబ్, వనిత క్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్ సంయుక్తంగా శ్రేయోభిలాషి దాతలు, గోల్డెన్ స్టార్, సిల్వర్ స్టార్ దాతలను సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు ముక్త శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్ ను కెసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ స్థాయిలో వివిధ రకాల సేవా కార్యక్రమాలతో కూడిన వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను నోట్ బుక్స్ ను అందజేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సరస్వతీ పథకం కోసం శాశ్వత నిధిని సమకూర్చిన గోల్డెన్ స్టార్, సిల్వర్ స్టార్ దాతలను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులను సత్కరించుకోవడం, వృద్ధాశ్రమాలలో అనాధాశ్రమలలో సేవా కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ తరగతులు, ఉపాధ్యాయ దినోత్సవం, జర్నలిస్టు డే తోపాటు గో సేవా కార్యక్రమాలను ఈ వారోత్సవాల లో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంద ని అన్నారు. మొదటి రోజు కార్యక్రమం సందర్భంగా గోల్డెన్ స్టార్ దాత గవర్నర్ కొండ చంద్రశేఖర్, సిల్వర్ స్టార్ దాతలు అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు ముక్త శ్రీనివాస్, అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, క్యాబినెట్ సెక్రటరీ అప్పాల శ్రీధర్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి బాల మోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచర్ల చంద్రశేఖర్, పల్ల కిరణ్ కుమార్, శ్రేయోభిలాషి దాతలు వాసవి క్లబ్ అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, కండే ఓం నమః శివాయలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ కాచం సతీష్, జోన్ చైర్మన్ లు కేశెట్టి వంశీకృష్ణ, గౌరిశెట్టి ధనలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షుడు నలమాసు ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేష్, కోశాధికారి చిలువేరు మహేష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మోటూరి సరిత, కార్యదర్శి రేణిగుంట్ల స్వప్న, కోశాధికారి బోనగిరి లావణ్య, కపుల్స్ క్లబ్ అధ్యక్షులు అయిత శ్రీనివాస్, కార్యదర్శి చిటుమల్ల శ్రీనివాస్, కోశాధికారి కొడిత్యాల వీర వెంకట వరప్రసాద్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి సాయి వర్ధన్, కోశాధికారి సంక శివ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కడప నుంచి పిచ్చయ్య



ప్రజాపాలన ప్రతినిధి 1 సెప్టెంబర్: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి ముండ్లపాటి పిచ్చయ్య ని కడప పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పిచ్చయ్య కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి రాజంపేట నుంచి బలరాం

ప్రజాపాలన ప్రతినిధి 1 సెప్టెంబర్: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి అవుదలపురం బలరాం (పీలేరు) ని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా బలరాం కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.



## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 1, ప్రజాపాలన : జిల్లాలో 18 సంఎలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం – 2023లో భాగంగా నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహశీల్దార్లు సమన్వయంతో దరఖాస్తులను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ నెల 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంఎలు నిండి వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, సంబంధిత 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో %జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా చేసుకోవచ్చని, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం–6, మార్పులు, చేర్పులు, సవరణల కొరకు ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు అన్ని పోలింగ్ కేంద్రాలలో / బూత్ స్థాయి అధికారులు / సహాయ ఓటరు నమోదు అధికారి / ఓటరు నమోదు అధికారి / జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో, ఉదయం 10.30 గంఎల నుండి సాయంత్రం 5 గం?ల వరకు టోల్ ఫ్రీ నం. 1950లో సంప్రదించవచ్చని, పటిష్టమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని తెలిపారు.

## బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య కార్డులు


మేడిపల్లి, సెప్టెంబర్1 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు ఉప్పల్ డివిజన్ ఓల్డ్ భరత్ నగర్లో బండారి లక్ష్మారెడ్డి ఉచిత ఆరోగ్య కార్డులు ప్రారంభించారు. ఈ కార్డు ద్వారా ప్రతి సంవత్సరానికి కుటుంబం మొత్తానికి ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం. 1800జబ్బులకు పైగా ఐదు లక్షల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం. ప్రతి కుటుంబానికి ప్రతి కుటుంబ సభ్యులకి వేరువేరు కార్డులు ఇవ్వడం జరుగుతుందని లక్ష్మారెడ్డి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులు అని అన్నారు. ఆరోగ్య మిత్రులు ఇంటింటికి తిరిగి ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు బండారి లక్ష్మారెడ్డి ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇదే కార్యక్రమంలో కొత్త ఓటరు నమోదు ఉచితంగా చేయబడుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, అన్య బాలకృష్ణ, ఈగ సంతోష్ ముదిరాజ్ ,సుక్క కిరణ్ కుమార్, బాషాపల్లి నిరంజన్ చారి, చింతల నరసింహారెడ్డి , పంగ మహేందర్ రెడ్డి ,బోరంపేట రవి ముదిరాజ్, మేకల సర్వారెడ్డి ,కాయల చందు ,అల్వాల్ నాగరాజు, ముదిరాజ్, సూర్ రెడ్డి శ్రీనివాస్, రెడ్డి జట్ట కిషోర్, షామీర్పేట్ వినోద్ రెడ్డి ,ఏమండ్ల రాంరెడ్డి ,కమ్మ లక్ష్మణ్ మంద శేఖర్ ముదిరాజ్ మస్తాన్ భాయ్, కృష్ణమాచారి సతీష్ చారి, మధు మేడిపల్లి నవీన్ చారి ,రోశయ్య, పొట్లూరి రమేష్ సాయి రాజ్ రెడ్డి, సందీప్ రెడ్డి ,జెన్ని సాయి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి: మేయర్ కార్పొరేటర్

మేడిపల్లి, సెప్టెంబర్1 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మేయర్ సామల బుచ్చిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్లోని రాజలింగం కాలనీ పేస్ 2 లో రూ15 లక్షలతో డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మతో కలిసి మేయర్ బుచ్చిరెడ్డి ప్రారంభించారు. అనంతరం మహాలక్ష్మి నగర్ కాలనిలో కాలనివాసులతో కలిసి వారు పర్యటించారు. మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి ప్రత్యేకంగా పర్యటించి15వ డివిజన్ యందు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం చాలా సంతోషం అని కాలనీ వాసులు వ్యక్తం చేశారు. మరికొన్ని ముఖ్యమైన పనులను కాలనీ వాసులు మేయర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అవి కూడా త్వరలోనే చేయిస్తామని తెలిపారు.తదుపరి బాలాజీ నగర్ కాలనిలో రూ 9 లక్షలతో డ్రైనేజీ ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.




**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ,
ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్సైట్: www.hindustanbiosciences.in,
ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com,
CIN: L26942TG1991PLC013564

**31వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటన మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం**

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ సభ్యుల 31వ వార్షిక సర్వసభ్య సమావేశము (AGM) శనివారం, 30 సెప్టెంబర్, 2023న ఉ.10.00 గంటలకు కంపెనీ నమోదిత కార్యాలయం ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్–500034, తెలంగాణలో జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

AGM ప్రకటన ఎలక్ట్రానిక్ కాపీలు మరియు వార్షిక నివేదిక సెబి సర్క్యులర్ మే 12, 2020కు అనుగుణంగా కంపెనీ / డిపాజిటరీల వద్ద ఇ–మెయిల్ ఐడిలు నమోదైన వాటాదారులందరికీ 01.09.2023న పంపబడినవి.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108కి మరియు సెబి (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44కు అనుగుణంగా కంపెనీ సెంట్రల్ డిపాజిటరీస్ సర్వీస్ లిమిటెడ్ (CDSL) (రిమోట్ ఇ–ఓటింగ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా AGM ప్రకటనలో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా తాము ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తుంది. రిమోట్ ఇ–ఓటింగ్ మరియు ఇ–ఓటింగ్ సిస్టం ఉపయోగిస్తూ సభ్యులచే AGM తేదీన ఓట్లు వేసే సౌకర్యాన్ని CDSL ఏర్పాటు చేస్తుంది. సభ్యులందరికీ ఇలా తెలియజేయబడుతుంది:

(i) ఎలక్ట్రానిక్ సాధనాలతో ఓటింగ్ ద్వారా 31వ ఎజిఎం ప్రకటనలో పేర్కొన్న వ్యాపార కార్యకలాపాలను నిర్వహించవచ్చును.
(ii) రిమోట్ ఇ–ఓటింగ్ 27–09–2023న ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతుంది.
(iii) రిమోట్ ఇ–ఓటింగ్ 29–09–2023న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుంది.
(iv) ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా లేదా AGMలో ఓట్లు వేసేందుకు అర్హత నిర్ణయించడానికి కటాఫ్ తేది 22.09.2023. కంపెనీ సభ్యుల రిజిష్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 23.09.2023 నుంచి 30.09.2023 వరకు (రెండు రోజులతో కలిపి) మూసి వుంచబడతాయి.
(v) కంపెనీ వాటాలు పొంది ఉండి AGM ప్రకటన పంపిన తరువాత కంపెనీ సభ్యులు కాదలచిన ఏ వ్యక్తి అయినా helpdesk.evoting@ cdslindia.com లో అభ్యర్థన పంపటం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్వర్డ్ పొందవచ్చును.
(vi) రిమోట్ ఇ–ఓటింగ్ ద్వారా తీర్మానాలపై తమ ఓటు వేయని సభ్యులు AGM లో పోల్ ఓటు వేయుటకు అర్హులు. AGMకు ముందు రిమోట్ ఇ–ఓటింగ్ ద్వారా తమ ఓటు వేసిన సభ్యులు AGMకు కూడా హాజరు కావచ్చును. అయితే తిరిగి ఓటు వేయటానికి అర్హులు కారు.
(vii) తమ ఇ–మెయిల్ చిరునామా నమోదు చేసుకోలేని సభ్యులు డిపాజిటరీలు / కంపెనీ / రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్ఫర్ ఏజెంట్ అంటే వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద 31వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటనతో పాటు వార్షిక నివేదిక 2022–23 కాపీలు అందుకోవడానికి తమ ఇ–మెయిల్ అడ్రస్లను నమోదు చేసుకొనవచ్చును.
(viii) AGM ప్రకటన మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్సైట్ https://www.hindustanbiosciences.in పై మరియు CDSL వెబ్సైట్ https://www.evotingindia.comపై కూడా లభించును.
(ix) విచారణలు అవసరమైన సందర్భంలో https://www.evotingindia.com డౌన్లోడ్ సెక్షన్లో లభించే వాటాదారులకు ఇ–ఓటింగ్ యూజర్ మాన్యువల్ మరియు సభ్యుల కోసం తరుచుగా అడుగు ప్రశ్నలు (FAQs)లను సభ్యులు రిఫర్ చేయవచ్చును లేదా శ్రీ జి.బి.కె. విశ్వనాథం, ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్–500034, తెలంగాణ, ఫోన్ నెం: 040–23555161, ఇ–మెయిల్: pharma.hindustanbio@gmail.comను సంప్రదించవచ్చును.

బోర్డు తరఫున
హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
జె.వి.ఆర్. మోహన్‌రాజు
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 01.09.2023

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 02, సెప్టెంబరు 2023

# అక్కడ కోతలు-ఇక్కడ వెలుగులు

వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న విపరీత మార్పుల కారణంగా 'కాదేదీ కాలం కరెంటు కోతలకు అతీతం' అన్నట్టుగా తయారయ్యింది. దేశవ్యాప్తంగా నెలకొన్న కరెంటు పరిస్థితులను గమనిస్తే. మనకున్న విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం, అందుకు అనుగుణంగా అవసరమయ్యే విద్యుత్తు డిమాండ్‌ను బేరీజు వేసినప్పుడు ప్రజల కరెంటు కష్టాలకు ఆయా పాలకుల నిర్వహణా లోపం, చిత్తశుద్ధి మాత్రమే ప్రధాన లోపంగా కనిపిస్తున్నది.కేంద్ర ప్రభుత్వ అధీనంలోని విద్యుత్తు ఉత్ప త్తి సంస్థల ఉత్పత్తి సామర్థ్యం 101415 మెగావాట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వాల అధీనం లోని ఉత్పత్తి సామర్థ్యం 105749 మెగావాట్లు. అదే సమయంలో ప్రైవేట్ భాగస్వామ్యం 216195 మెగావాట్లుగా ఉన్నది. వెరసి దేశంలో మనకందుబాటులో ఉన్న ఉత్పత్తి సామర్థ్యం 417668 మెగావాట్లుగా ఉన్నది. జూన్‌లో నమోదైన అత్యధిక పీక్ డిమాండ్ 224106 మెగావాట్లు. కానీ వానా కాలం మొదలైన అనంతరం చాలా రాష్ట్రాల ప్రజలు విద్యుత్తు కోతలతో అల్లాడిపోతున్నారు.ఆగస్టులో కూడా కరెంటు కోతలకు తరచుగా ఏవో కుంటిసాకులు చెప్పే ప్రభుత్వాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజానీకం ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలకు వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న వ్యవసాయ డిమాండ్ కారణాలుగా పేర్కొంటున్నారు తప్ప నష్టనివారణ చర్యలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్గించడంలో విఫలమవుతున్నారు.ఇటీవలి కాలంలో కర్ణాటక రాష్ట్రంలోని ప్రజలు వ్యవసాయరంగానికి నాణ్యమైన కరెంటు సంగతేమో కానీ కనీసం బెంగళూర్ లాంటి కాస్మోపాలిటన్ నగరానికైనా గంటల తరబడి విధిస్తున్న కోతల నుంచి ఉప శమనం కల్పించమని రోడ్డెక్కుతున్నారు. ఈ నేపథ్యం లో పారిశ్రామిక వేత్తలు కూడా పెట్టుబడులు పెట్టడా నికి వెనుకంజ వేస్తున్నారు. సుమారు 16000 మెగావాట్ల డిమాండ్‌ను సరఫరా చేయలేక అక్కడి డిస్కం, రాష్ట్ర విద్యుత్తు సంస్థలు చేతులెత్తేశాయి. రాజస్థాన్ రాష్ట్రంలోని 'జోథ్‌పూర్ విద్యుత్తు వితరణ్ నిగం లిమిటెడ్' పరిధిలోని రైతులు గతవారం రోజులుగా జోథ్‌పూర్ పట్టణంలోని డిస్కం కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం 'మహాపడావ్'ను నిర్వహిస్తున్నారు. వారి ప్రధాన డిమాండ్ల ను గమనించినట్లయితే పాలకులు రైతుల పట్ల ఎంత నిర్దయగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతున్నది. వ్యవసాయానికి రోజుకు 7 గంటల త్రీ ఫేజ్ కరెంటు ఇవ్వాలి. దరఖాస్తు చేసుకొని ఏండ్లుగా ఎదురు చూస్తున్న రైతులకు కొత్త కనెక్షన్లు మంజూరు చేయా లి. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు పంటలు ఎండిపోకుండా తొందరగా మార్చడానికి అనువుగా డివిజనల్ కార్యాలయంలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు రోలింగ్ స్టాక్‌గా అందుబాటులో ఉంచాలి. నిజం చెప్పాలంటే పైన చెప్పినవేవీ డిమాండ్లు కావు. బాధ్యత కలిగిన అధికారులు నిర్వర్తించాల్సిన కనీస విధులు.తెలంగాణ రాష్ట్రంలో పై డిమాండ్ల విషయానికి వస్తే ఏడు గంటలు కాదు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందుతున్నది. కాదు కూడదంటూ ఎవరైనా యుద్ధానికి వస్తే ఎండిన ఒక మడిని చూపించండి. ముఖ్యమంత్రి బాధ్యుల తోలు ఒలుస్తారు. బోరు వేసుకున్న రైతు ఏండ్ల తరబడి ఎదురు చూడటం కాదు నెలరోజుల్లో కరెంట్ ఇవ్వకుంటే పై అధికారుల నుంచి శ్రీముఖాలు వస్తాయి. బోరు వేసుకున్న రోజే కరెంటు తీసుకున్నా ఇవ్వడానికి అధికారులు సిద్ధం. క్షేత్ర స్థాయిలో ఇదీ వాస్తవ పరిస్థితి.కాలిన ట్రాన్స్‌ఫార్మర్ డిపార్ట్‌మెంట్ వాహనంలోనే తీసుకువచ్చి మార్చాలి. లేకుంటే రైతులకు వాహనం కిరాయి చెల్లించాలి. తెలంగాణ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాల ప్రకారం క్షణం ఆలస్యం అవకూడదు. తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలలోనే ఇన్ని మార్పులు సాధ్యపడినప్పుడు మిగతా రాష్ట్రాలు ఎందుకు విఫలమవుతున్నట్టు?

రాజస్థాన్ రాష్ట్ర పీక్ డిమాండ్ 13776 మెగావాట్లు. కాగా దినసరి వినియోగం సగటున 300 మిలియన్ యూనిట్లుగా ఉన్నది. వానకాలం లోక్‌సభ సమావేశాల సందర్భంగా కేంద్ర విద్యుత్తు శాఖామంత్రి ఆర్కేసింగ్ గ్రామీణ ప్రాంతాలకు 19 గంట లు, పట్టణ ప్రాంతాలకు 23 గంటలకు పైగా కరెంటు సరఫరా జరుగుతున్నట్టు ప్రకటించారు. ఆగస్టు 5న కర్ణాటక ప్రభుత్వం గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించింది. 200 యూనిట్లు వాడే గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు అన్నమాట. అంతే కాకుండా వ్యవసాయానికి 7 గంటల విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నారు. - కల్బుర్గి, రాయచూర్, శివమొగ్గ, చిక్‌మగ్‌ళూర్ తదితర ప్రాంతాల్లోని రైతులెవ్వరికీ ఏడు గంటల త్రీఫేజ్ కరెంటు అందడం లేదు. కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, హర్యానా లాంటి రాష్ట్రాల ప్రజలు కూడా విపరీతమైన విద్యుత్తు కోతలను ఎదుర్కొంటున్నారు.ఉత్తరప్రదేశ్‌లో 94 శాతం గృహ వినియోగదారు లు, నోయిడా లాంటి పారిశ్రామిక కీలక ప్రాంతంలో 86శాతం గృహ వినియోగదారులు రోజువారీ విద్యుత్తు కష్టాలు అనుభవిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 75 జిల్లా లకు గాను 56 జిల్లాల ప్రజలు తీవ్ర కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రం, 80 మంది పార్లమెంటు సభ్యులు పాతినిధ్యం వహించే ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు డిమాండ్ పీక్ ఆగస్టు 16న 25,805 మెగావాట్లుగా నమోదయ్యింది. సుమారు 20 కోట్ల జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర డిమాండ్ 25,805 మెగావాట్ల డిమాండ్‌ను తీర్చలేకపోవడం అక్కడి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతుంది. మన రాష్ట్ర విషయానికి వస్తే గత సంవత్సరంతో పోల్చి చూసినపుడు ఆగస్టులో గణనీయమైన వృద్ధి కనబడుతోంది. ఆగస్టు 25న 14,361 మెగావాట్లు పీక్ డిమాండ్ నమోదు కాగా ఆ రోజు వినియోగం 275 మిలియన్ల యూనిట్లుగా ఉన్నది. గత సంవత్సరంతో పోల్చి చూసినప్పుడు 40 మిలియన్ల యూనిట్ల వృద్ధి నమోదయ్యింది. దూరదృష్టి కలిగిన పాలకులు చిత్తశుద్ధితో సమస్యలపై దృష్టి సారించినప్పుడు ప్రజలు సౌకర్యవంతంగా అభివృద్ధిలో భాగస్వాములవుతారనడానికి తెలంగాణ చక్కటి ఉదాహరణ. దటీజ్ కేసీఆర్.

# అప్పుల నెపం 'నవరత్నాల'పై ఎందుకు?

నవరత్నాలు! జగన్మోహన్ రెడ్డి నోట్లో ఎప్పుడూ నానుతుండే పదం. అప్పులు విచ్చలవిడిగా చేస్తున్నారెందుకు అంటే, 'నవరత్నాల' కోసమే అంటారు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటేసారు కదా అంటే, నవరత్నాల కోసమే అంటారు. కార్పొరేషన్ల మీద, మద్యం మీద అప్పులు, బాండ్లు ఏంటయ్యా ఇవన్నీ అంటే నవరత్నాల కోసమే అంటారు. ఇలా దేని గురించి ప్రశ్నించినా అంతా 'నవరత్నాల' కోసమే అంటున్నారు. అసలు ఈ నవరత్నాలు అన్నీ కొత్త పథకాలేనా? రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ, పెన్షన్ కానుక, జల కళ, మద్యనిషేధం, పేదలకు ఇళ్ళు, ఆసరా %డ% చేయూత, అమ్మ ఒడి... వీటిలో ఒకటి తప్ప మిగతా అన్నీ పాతవే. దాదాపు గత పదిహేడేళ్ళకుపైగా ఉమ్మడి రాష్ట్రం నుంచి అమలులో ఉన్న పథకాలే. కానీ, బ్రాండింగ్ ప్రక్రియలో పాత పథకాలతో కదంబం చేసి అన్నీ కొత్త పథకాలే అన్నట్టు కలరింగ్ ఇస్తూ ఆ పేరుతో అప్పులు చేస్తున్నారు.నవరత్నాల పథకాల కోసమంటూ ఖర్చు పెట్టే నిధులు నిజానికి ఎప్పుడో రెగ్యులర్ బడ్జెట్లలో కలిసిపోయాయి. 2014కు ముందు చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్, రాష్ట్రం విడిపోయిన తర్వాత అటు తెలంగాణలో కేసీఆర్, ఇటు ఆంధ్రలో చంద్రబాబు కొనసాగించిన పథకాలే ఇవన్నీ. మరిప్పుడు కొత్తగా ఇవి నవరత్నాలు ఎలా అయ్యాయి? పేరు మార్చడం, మన పేరు తగిలించడం, కొత్త పథకం అనడం... ఇదే బ్రాండింగ్ ఎక్సర్‌సైజ్ తంతు నడుస్తున్నది. నవరత్నాలు అప్పుల కోసమే అనటానికి మొదటి ఋజువు: 'రైతు భరోసా'. జూన్ దాకా రూ.31 వేల కోట్లు ఇచ్చామని చెప్పారు. కేంద్రం ఇచ్చే రూ.6వేలను చెప్పకుండా, తన ఖాతాలో వేసేసుకొని రాష్ట్రమే మొత్తం ఇస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. నిజానికి ఇచ్చింది రూ.17-18 వేల కోట్లు మాత్ర మే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇవ్వని రైతు భరోసా జగన్ ఇచ్చాడు కాబట్టి అది 'నవరత్నం' అనుకోవాలా? శుద్ధ తప్పు. డబ్బులు అప్పుడూ ఇచ్చారు. ఇప్పుడూ ఇస్తున్నారు. పేర్లు, విధం మారిందంతే. తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 మధ్యలో రుణమాఫీ కోసం రూ.15,700 కోట్లు, చివరి ఏడాదిలో 'అన్నదాతా సుఖీభవ' పేరుతో, రూ.5000 కోట్లతో, మొత్తం రూ.21,000 కోట్లను రైతులకు ఇచ్చింది. ఈ కాలానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంత ఇచ్చిందో, 2019-23 కాలానికి వైసీపీ అంతకంటే తక్కువే ఇచ్చింది! కొత్తగా రైతులకు ఇచ్చిన డబ్బులేమీ లేవు. పేరు మార్పు తప్ప.రెండవది, జగన్న విద్యా దీవెన. 2004లో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న 'ఫీజు రీయింబర్సుమెంట్'ని వైఎస్సార్ బీపీఎల్ అందరికీ వర్తింపజేస్తే వచ్చిన పథకం ఇది. తర్వాత రోశయ్య, కిరణ్,




తెలంగాణాలో కేసీఆర్, ఆంధ్రలో చంద్రబాబు అందరూ అమలు చేసిన పథకం. అదెలా కొత్త పథకం అయిపోయింది? 2014-19 మధ్యన ఫీజు రీయింబర్సుమెంట్ 13 లక్షల మందికి ఇచ్చారు. రూ.10,136కోట్లు ఖర్చు పెట్టారు, అంటే అప్పటి బడ్జెట్‌లో 1.43 శాతం. 2019-23 మధ్యన 9.86 లక్షల మందికి ఇచ్చారు. రూ.9,947 కోట్ల ఖర్చు, అంటే బడ్జెట్లో 0.82శాతం. ఖర్చులో, బడ్జెట్ శాతాల్లో చూసినా తెలుగుదేశం ఫీజు రీయింబర్సు పథకం కంటే విద్యా దీవెనకు తక్కువే ఖర్చు పెట్టారు. పదిహేడేళ్ళ క్రితం మొదలైన పథకానికి పేరు మారిస్తే కొత్త 'నవరత్నం' అయిపోతుందా. దీని కోసం అప్పులు చేసాం అని చెప్పడం అన్యాయం కదా? మూడవది ఆరోగ్యశ్రీ. ఇదీ చాలా పాత స్కీమే. నిజానికి వైఎస్సార్ పెట్టిందే. ఆ తర్వాత, రోశయ్య, కిరణ్, చంద్రబాబు అంద రూ ఈ పథకాన్ని పెంపొందించారు, కొనసాగించారు. దీన్ని కూడా నవరత్నాలు అంటూ చూపిస్తూ, కొత్తగా ఖర్చు పెట్టినట్టు హడావిడి చేస్తున్నారు. నాలుగవది పెన్షన్ కానుక. తెలుగుదేశం ప్రభుత్వం 2019 మార్చి నాటికి పేదలకు 54 లక్షల పెన్షన్లు ఇచ్చింది. రూ. 200 నుంచి 5రెట్లు పెంచి రూ.1000 చేసి, తర్వాత వంద శాతం పెంపుతో నెలకు రూ.2000 చేసింది. వైసీపీ ప్రభుత్వం 63 లక్షల పెన్షన్లు, 2,750 లెక్కన (రూ. 2000 నుంచి మూడేళ్ళలో రూ. 250 లెక్కన పెంచి) ఇస్తోంది. కొత్తగా వచ్చింది ఏముంది దీనిలో. పాత ప్రభుత్వం ఖర్చులో ఇప్పటికే ఇది భాగం అయిపోయింది. పాపం పేదోళ్ళ మీదకి మీ అప్పుల నెపం నెట్టేయకండి. అయిదవది జలకళ. అంటే, ఏమో అనుకొనేరు, సాగునీటి ప్రాజెక్టుల న్నమాట. పూర్తిచేయడం సంగతి దేవుడెరు గు, ఈ 4 సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టు కనీసం మొదలు పెట్టారా? తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టిసీమ, ముచ్చుమర్రి, పోలవరం లాంటి ఎన్నో ప్రాజెక్టుల లిస్టు చెప్పచ్చు. సాగునీటి ప్రాజెక్టుల కోసం అప్పులు చేశామనడం కంటే పెద్ద మోసం ఇంకోటి ఉండదు. ఆరవది మద్యనిషేధం. నిషేధం మాట అటకెక్కింది. పైగా ఏపీబీసీఎల్ ద్వారా మ ద్యం అమ్మకాలపై 18వేల కోట్లు, మద్యం పై వ్యాట్‌తో ఇంకొక ఆరేడువేల కోట్లు, వెరసి 25వేల కోట్లు సంపాదిస్తున్నారు. లిక్కర్ ఆదాయం కుదవపెట్టి రూ.16,000 కోట్లు సంపాదించారు. నాలుగేళ్ళలో లక్ష కోట్లు సంపాదించిన ఈ 'రత్నం' కోసం అప్పు అవసరమే లేదు.ఏడవది పేదలకు ఇళ్ళ నిర్మాణం. కేంద్ర ప్రభుత్వమే చెప్పింది పూర్తయిన ఇళ్ళు వెయ్యి కూడా దాటలేదని. సెంటు భూమిలో ఇల్లు అనే పథకంలో కనీసం ఆరేడు వేలు కోట్లు నికరంగా సంపాదించారు. ఓటీయస్ పేరుతో పేదవాళ్ల దగ్గర తిరుగు వసూళ్లు చేసారు. మరి అసలు ఇప్పటి దాకా పూర్తి కాని ఈ ఇళ్ళ పేరుతో వేల కోట్లు అప్పులు చేసారా? ఎనిమిదో రత్నం ఆసరా. డ్వాక్రా పదం లేకుండా 'ఆసరా చేయూత' అన్నారు. రూ. 27 వేల కోట్లకు గానూ ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే. ఇప్పటికి రూ.12వేల కోట్ల బకాయి వుంది. ఎన్నికల ముందు 45 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు 15 వేలు ఇస్తామన్నారు, ఇచ్చారా? తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి డ్వాక్రా మహిళకు మూడు వాయిదాలలో 20 వేలు ఇచ్చింది, పసుపు కుంకుమతో కలిపి 94 లక్షల మంది మహిళలకు. ఆ లెక్కన ఇదీ కొత్త ఖర్చేమీ కాదు కదా. ఇక చివరిది, 'అమ్మ ఒడి' పథకం ఒక్కటే కొత్తది. ఇంట్లో ఎంతమంది వుంటే అంతమంది పిల్లలకు అని హామీ ఇచ్చారు కానీ ఇచ్చింది ఇంట్లో ఒక్కరికే. అది కూడా నాలుగు సంవత్సరాల్లో ఒక సంవత్సరం ఎగ్గొట్టారు. పైగా నాన్న మందు బుడ్డీకి అవుతున్న ఖర్చు గురించి ఏ అమ్మైనా బాధపడకుండా ఉండగలదా? కుడిచేత్తో అమ్మవొడి పథకం ఇచ్చి, ఎడం చేత్తో ధరపెంచిన మద్యం బాటిల్ అందించి ఇప్పటికే లక్ష కోట్లు వసూలు చేసేసారు.పైగా ఈ నవరత్నాలపేరిట తెలుగుదేశం ప్రభుత్వంలో పెట్టిన అనేక పథకాలు తీసేశారు. పెళ్లి కానుక, నిరుద్యోగ భృతి, అన్నకాంటిన్లు, సంక్రా ంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు, రైతు రుణమాఫీ, పథకాల్లో బీసీ (30), యస్సీ(27) ఎస్టీ(29), మైనారిటీ (11), రైతు సంక్షేమ (11), మహిళా సంక్షేమం (10) తీసేశారు. ఆ ఖర్చు అంతా మిగిలి నట్టేగా. ఇవే కాదు, మరిన్ని వివరాలతో ఈ చేసిన అప్పులు నవరత్నాల కోసం కాదన్నది సాధికారికంగా నిరూపించవ చ్చు. మరి చేసిన ఈ లక్షల కోట్ల అప్పులు ఏమి చేసారు? పేర్లు మార్చి బ్రాండింగ్ చేసి, నవరత్నాల పేరుతో అప్పులు చేస్తూ, మభ్యపెడుతున్న ఈ నాటకాలని ప్రజలు గమనించాలి. చేస్తున్న అప్పులు ఎక్కడికి వెళ్తున్నాయి? ఇది నిలదీసి అడగాల్సిన సందర్భం!

# కాలుష్యం కాటు...

రాజధాని నగరం ఢిల్లీతో పాటు, దేశ వ్యాప్తంగా పెరుగుతున్న వాయు కాలుష్యంపై తాజాగా విడుదలైన నివేదిక కలవరపాటుకు గురిచేస్తోంది. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ నిలిచింది. కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవితకాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ చేసిన హెచ్చరిక దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలను మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో వెలవెలబోతున్నాయి. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉ న్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. మన మహానగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతల మౌతున్నాయి. తామెంత ప్రమాదకర పరిస్థితుల్లో మనుగడ సాగిస్తున్నామో ఆ ప్రాంతాలలో నివసించే ప్రజానీకంలో అత్యధిక మందికి కనీస అవగాహన కూడా లేకపోవడం దురదృష్టకరం.

ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారుతున్న వాయుకాలుష్యంపై ఈ తరహా హెచ్చరికలు రావడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా 1650 నగరాల్లో చేసిన అధ్యయనంలోనూ, అదే నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రపంచంలోని ఏడు వేల నగరాల్లో చేసిన పరిశీలనలోనూ వాయుకాలుష్యంలో ఢిల్లీ నగరవే అగ్రస్థానంలో ఉన్నట్లు తేలింది. దేశంలోని మిగిలిన నగరాల్లోనూ కొంచెం అటుఇటూగా తాజా నివేదికలోని పరిస్థితులే ఉన్నట్లు ఆ ఏడాది, అంతకుముందు రెండు మూడు సంవత్సరాల్లో చేసిన అధ్యయనాల్లో తేలింది. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ఏటా 20 లక్షల మంది ప్రజానీకం వాయు కాలుష్యం కారణంగా వచ్చే వివిధ రకాల వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. డబ్ల్యుహెచ్ఓ గణాంకాల ప్రకారం దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా వంటి వాటి కారణంగా చోటుచేసుకుంటున్న మరణాల సంఖ్య మన దేశంలోనే అత్యధికం. వాయు కాలుష్యం కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వానంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్‌మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో పెద్దగా స్పందన రాలేదనడానికి ఆ తరువాత కూడా ఢిల్లీతో పాటు దేశమంతా వాయుకాలుష్యం పెరుగుతుండటమే నిదర్శనం.

వ్యక్తిగత వాహనాల వినియోగం దేశ వ్యాప్తంగా ఏడాదికేడాదికి పెరుగుతోంది. ఫలితంగా వాయు కాలుష్యం పెద్దఎత్తున పెరుగుతోంది. దీనిని అరికట్టడానికి సరి,బేసి నంబర్ల వాహనాలను రోజువిడిచి రోజు రోడ్లమీదకు అనుమతించాలన్న ఢిల్లీ ప్రభుత్వ ప్రయత్నం ఫలించలేదు. ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల చెట్లు కొట్టి వేయడం, పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న పరిశ్రమలు కాలుష్యానికి కారణమౌతున్నాయి. పరిశ్రమల్లో కాలుష్యానికి తీసుకోవాల్సిన చర్యలు అమలు కాకపోవడంతో వాయు కాలుష్యంతో పాటు యమునా నది కూడా పెద్ద ఎత్తున కాలుష్యం బారిన పడుతోంది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి రైతాంగాన్ని, వారు తగలబెడుతున్న గడ్డిని



ఈ దుస్థితికి కారణంగా చిత్రీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించిన సంవత్సరాలలో వ్యవసాయం మినహా మిగిలిన అన్ని రంగాలు మూతపడిన సంగతి తెలిసిందే, ఆ సమయంలో ఢిల్లీతో పాటు దేశ వ్యాప్తంగా కాలుష్యం తగ్గినట్టు నిర్ధారణ కావడం గమనార్హం. ప్రభుత్వాలకు పజారోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా మెరుగుపరచాలి. పరిశ్రమల్లోనూ, నిర్మాణ పనుల వద్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే వాయు, జల కాలుష్యాల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

## మల్కి ఎంకమ్మ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన పామన భీమ భరత్

చేవెళ్ల సెప్టెంబర్ 01,(ప్రజాపాలన) :చేవెళ్ల నియోజవర్గం షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామానికి. చెందిన మల్కి ఎంకమ్మ మరణించగా పార్థివా దేహానికి శ్రద్ధాంజలి గటించినటిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యుడు పామన భీమ భరత్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నారెడ్ల గూడ మాజీ సర్పంచ్ ముక్కు రవి, వెంకటయ్య,ఆనందు,ప్రభాకర్,సుదర్శన్, దయాకర్, బాలరాజ్, నరేందర్, ప్రవీణ్, నర్సిములు, తదితరులు ఉన్నారు.

## కీర్తిశేషులు బాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తూళ్ల వీరేందర్ గౌడ్



చేవెళ్ల సెప్టెంబర్ 01(ప్రజాపాలన):ఇటీవల మరణించిన కందవాడబూత్ అధ్యక్షులు శేరి బాల్ రెడ్డి తాత కీర్తిశేషులు శేరి మల్లారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి బిజెపి అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్ హాజరై వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శేరి కుటుంబ సభ్యులు బాల్ రెడ్డి మాణిక్య రెడ్డి సాయినాథ్ రెడ్డి నాగార్జున రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మనోహర్ రెడ్డి సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వరి తులసి రామ్ విజయ్ కుమార్, కందవాడ ఉపసర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు పాలమకుల రవీందర్, వడ్డే భీమయ్య, బిజెపి నాయకులు శ్రీపల్ రెడ్డి,మాల నరేశ్, చాకలి నవీన్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాలిట పెను భూతంగా మారిన సిపిఎస్



ఎర్రుపాలెం ఆగస్టు 1 ప్రజాపాలన ప్రతినిధి పి ఆర్ టి యు టి ఎస్ ఎర్రుపాలెం మండలంలోని ఉద్యోగ వర్గాల సంఘీభావంతో నేడు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయ ఉద్యోగవర్గాల పాలిట పెనుభూతంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సి పి ఎస్)కు వ్యతిరేకంగా పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు ఎర్రుపాలెం మండలంలోని అన్ని పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరు నల్ల బ్యాడ్జ్ లు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేశారు తదనాంతరం మధ్యాహ్న భోజన విరామ సమయంలో శుక్రవారం తహసిల్దార్ ఉషా శారద కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంగా గుర్నాధరెఢి, జిల్లా బాధ్యులు ఫిలిఫ్,నాగరాజు, శ్రీను,మండల అధ్యక్ష కార్యదర్శులు సంగిరెడ్డీ,బాలకృష్ణ నాయకులు చిన్నప్ప, బాబురావు, రాఘవరావు, రమేష్, శివ ,లక్ష్మారెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో సెకండ్ ఏఎన్ఎంల బిక్షాటన



శంకరపట్నం సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సెకండ్ ఏఎన్ఎంలు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ బిక్షాటన చేశారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం అనే అంశాలపై గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న వారి నిరసనను ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, కరోనా లాంటివి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో సేవ చేసినట్లు వారు వాపోయారు. ఇప్పటికైనా వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నారు.

## ఎడమ చేతి స్టీరింగ్ వీఐపీ కార్లు నడిపేందుకు.. 450 మంది సీఆర్పీఎఫ్ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సెప్టెంబర్ 9, 10న జీ 20 సమ్మిట్ శిఖరాగ్ర సదస్సు జరుగనున్నది. ఈ నేపథ్యంలో భారత్‌కు వచ్చే పలు దేశాల అధ్యక్షుల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకించి లెఫ్ట్ హ్యాండ్ స్టీరింగ్ ఉన్న వీఐపీ బుల్లెట్ ప్రూఫ్ కార్లు నడిపేందుకు 450 మంది సీఆర్పీఎఫ్ డ్రైవర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. వారంతా క్లోజ్డ్ ప్రొటెక్షన్ టీమ్‌లో భాగంగా ఉంటారు. సీఆర్పీఎఫ్ అధికారులు ఈ విషయాన్ని తెలిపారు.కాగా, జీ 20 సదస్సుకు హాజరయ్యే విదేశీ అతిథుల భద్రత కోసం120 వాహనాలను సీఆర్పీఎఫ్‌కు అందజేశారు. వీటిలో 45 బుల్లెట్ ప్రూఫ్ కార్లున్నాయి. వీటిని ప్రత్యేకంగా పలు దేశాల అధ్యక్షుల రక్షణకు వినియోగించనున్నట్లు సీఆర్పీఎఫ్ తెలిపింది.

# దేశం కోసం ప్రాణాలర్పించిన వారి జ్ఞాపకార్థంగా స్మారక నిర్మాణం



చేవెళ్ళ,సెప్టెంబర్ 01,(ప్రజాపాలన) :ప్రధాని నరేంద్ర మోడీ పిలుపువేరకు ప్రతి గ్రామంలో మేరా మట్టి మేర దేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో మేరా మట్టి మేర దేశ్ అనే కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగామాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశంకోసం ప్రాణాలు అర్పించిన వారికి జ్ఞాపకాధికంగా స్మారక కట్టడం కోసం దేశంలోని ప్రతి ఇంటి నుంచి పిడికెడు మట్టిని సేకరించడం జరుగుతుందన్నారు. దేశంమీద ప్రేమ, భక్తి ప్రతి ఒక్కరికి ఉండాలనితెలిపారు.. పార్టీకి జెండా లేకుండా జాతీయ జెండానే ఉంటుందని, పార్టీతీసుకున్న కార్యక్రమం కాదని పార్టీ కి సంబంధం లేదని దేశంలో ఉన్న ప్రతి ఒక పౌరుడు పాల్గొనాలని కోరారు. దేశంకోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబలు చాలా ఉన్నాయని, దేశం మొత్తం ఒక్కటే చట్టం ఉండాలన్నారు. ఢిల్లీ నుంచి గ్రామ స్థాయి వరకు సంబంధం ఉండాలని తెలిపారు. దేశం భక్తిలో జపాన్, జర్మనీ లను వెనుకకు నెట్టి ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాత్యాగాలు చేసిన వారిని గుర్తించడం జరుగుతుందని,మేర మట్టి మేర దేశ్ కార్యక్రమం నేటి నుండి మొదలై ఈ నెల 15 కువరకు కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుంచి పిడికెడు మట్టిని బూత్ కమిటీ అధ్యక్షులు తీసుకొని మండలానికి చేరుస్తారని, ఆ మట్టిని తీసుకొని మండలం నుంచి 800 మంది ఢిల్లీ తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా నియమించారు తననే నియమించారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అందుకే తమ సొంత గ్రామం ధర్మసాగర్ నుంచే మొదలు పెడుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్ , వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి , చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి , నేషనల్ ఎక్స్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సి మోర్చా బంటు జ్ఞానేశ్వర్ జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి ,జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్ , అడ్డేడ్ల శ్రీనివాస్, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి ,మొనాబాద్ మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు జుంజురు వెంకటేష్ , , అల్లాడ శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్రామ్ రెడ్డి , కృష్ణ గౌడ్ ,శర్వలింగం, చేగూరి ప్రవీణ్ రెడ్డి, జయసింహా రెడ్డి ,పెద్దోళ్ల కృష్ణ, అల్లాడ అభిషేక్ రెడ్డి ,,గుర్రాల శ్రీపల్ రెడ్డి, కృష్ణ మోహన్, భాస్కర్, నరేష్, శివ కుమార్, హరీష్ , రాజి రెడ్డి, రాజేందర్ సింగ్, కృష్ణ , రాజ చంద్ర మరియు బిజెపి, బిజెవైఎం ,జిల్లా, మండల, గ్రామస్థాయి, నాయకులందరూ పాల్గొనడం జరిగింది.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి

### తహసీల్దార్ కు వినతిపత్రం అందచేసున్న టీ యూ టీ ఎఫ్ నాయకులు




చేవెళ్ల సెప్టెంబర్01,(ప్రజాపాలన):నూతన పెన్షన్ విధానం ను రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని టీ యూ టీ ఫ్ మండల అధ్యక్షులు సుదర్శన్ కార్యదర్శి శ్రీనివాన్ చారి ఆధ్వర్యంలోరంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడాతు 1 సెప్టెంబర్ 2014 తర్వాత నియామకమయిన కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంటిబ్యూటరీ పెన్షన్ విధానం (సి పి ఎస్) ఉద్యోగ, ఉపాధ్యాయులకుశాపంగా మారిందని అన్నారు.సీపీఎస్ విధానం కేవలం 2004 నుండి నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్య కాదు, సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్ 4, 5 ల ప్రకారం కాం టి బ్యూటరీ పెన్షన్ పథకాన్ని 1 సెప్టెంబర్ 2004 సంవత్సరానికి పూర్వం నియమించబడ్డ వారికి కూడా అమలుచేసే ప్రమాదం పొంచి ఉందని,ఇది యావత్ కేంద్ర,రాష్ట్రఉద్యోగ, ఉపాధ్యాయుల విశాంత జీవితానికి పొంచి ఉన్న ముప్పుఅని అన్నారు.ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయునికి, ఉద్యోగికి ఉద్యోగ విరమణ తర్వాత ఇచ్చే పెన్షన్ ఆ ఉద్యోగికి ప్రభుత్వంవేసేభిక్ష కాదు, బహుమానం అంతకన్నా కాదని, ఉద్యోగులు విశ్రాంత, జీవనానికి అది భరోసా అన్నారు.నూతన పెన్షన్విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరియు వారి కుటుంబాలకు సామాజిక భద్రత లోపించిందని,పెన్షన్ మా హక్కు సీపీఎస్ రద్దయ్యే వరకు తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యూహాత్మక పోరు చేస్తుందని, వెంటనే కేంద్రం పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్అథారిటీ పి ఫ్ ఆర్ ఎ చట్టాన్ని రద్దుపరచాలని నూతన పెన్షన్ విధానం ను రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో TUTF అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. సుదర్శన్, .శ్రీనివాస్ చారి,గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు. నరేందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి. %వీ%. వెంకటేశ్వర రావు, కార్యదర్శులు.జగదీశ్వర్, వరప్రసాద్, మోహన్ రెడ్డి, రాముశర్మ, మాధవి, మొదలగు వారు పాల్గొన్నారు

## గడ్డిపర్తి వెంకటేష్, కన్నెపోగు బాబును పరామర్శించిన సిపిఎం పార్టీ బృందం





బోనకల్, సెప్టెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో గడ్డిపర్తి వెంకటేష్, గత నేల రోజుల క్రితం బోనకల్ నుంచి తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గార్లపాడు, గ్రామ మూలమలుపులో బొలెరో వ్యాన్ వేగంగా బైకు కు తగలడంతో కాలుకు చెయ్యికి బలంగా గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం గడ్డిపర్తి వెంకటేష్ ను సిపిఎం పార్టీ బృందం పరామర్శించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యకర్త కన్నెపోగు బాబు ఆపరేషన్ చేపించుకొని ఇంటికి రాగా విషయం తెలుసుకున్న సిపిఎం, పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తన ఇంటి కు వెళ్లి బాబు ను పరామర్శించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నాకు ఆపరేషన్ ఖర్చులకు హాస్పిటల్లో 50 వేల రూపాయలకు పైగా బిల్ అయినా గాని ఏ ఒక్క రూపాయి లేకుండా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఆరోగ్య హాస్పిటల్ లో చేర్పించి ఆపరేషన్ చేపించి ఏ ఒక్క రూపాయి లేకుండా తనను ఇంటికి పంపించారని తెలియజేశారు. నాకు సహకరించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ గ్రామ శాఖ వారికి ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, ఉపసర్పంచి కారంగుల చంద్రయ్య, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు, పుచ్చకాయల వలరాజు కోట కాటయ్య, నల్లమోతు నాగేశ్వరరావు, లక్ష్మణ్, పుల్లారావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దొంతిపోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకట గాయత్రి మెడికల్ జనరల్ స్టోర్స్ ప్రారంభం

### ప్రారంభించిన ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య






బోనకల్, సెప్టెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం( ఎల్) గ్రామంలో శ్రీ వెంకట గాయత్రి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ను శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య చేతుల మీదగా ప్రారంభించారు. గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త యొక్క మెడికల్ షాప్ ను కొన్ని రోజుల క్రితం ఇతర పార్టీ రాజకీయ నాయకులు బంద్ చేయించగా అధికారులు మరల పరిశీలించి గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే మెడికల్ షాపును బంద్ చేయడం సరైన పద్ధతి కాదని,పూర్తి విచారణ జరిపి ఈ షాపును వెంటనే పునరుద్ధరించి యధావిధిగా ప్రజల ఆరోగ్య సౌకర్యార్థం నడిపించాలని సిపిఎం పార్టీ గ్రామ నాయకత్వం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ కలిసి అధికారులకు విన్నవించగా, తిరిగి వారి అనుమతితో షాపును శుక్రవారం కారంగుల చంద్రయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. లక్ష్మీపురం సహకార సంఘం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రం, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అందరి సమక్షంలో షాపును తిరిగి ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని కళ్యాణపు కిరణ్, వారి కుటుంబ సభ్యులు కళ్యాణపు ప్రసాద్ ,సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, తమ్మారపు లక్ష్మణ్, నల్లమోతు నాగేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, పుచ్చకాయల వల్లరాజు, సిపిఎం పార్టీ గ్రామ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## యువగళంతో అధికార పార్టీకి కంటిమీద కునుకు లేదు

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు, ప్రభంజనంలా తరలి వస్తున్న జన సందోహం, అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. యువగళం 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా, ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో, మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో, ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద నుండి, సినిమాహాలు సెంటర్ వరకు, సంఘీభావ యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ,రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలకు అనేక హామీలు గుప్పించి,అధికారంలోకి వచ్చిన వైసిపి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మొండిచేయి చూపిందన్నారు. యువ నేత నారా లోకేష్ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, అధికారపార్టీ అరాచకాలను ఎండగడుతూ, ప్రజల్లో చైతన్యం నింపుతూ, ఎండనకా, వాన నకా, పట్టువదలని విక్రమార్కుడిలా, పాదయాత్రను నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్నారు. యువనేత లోకేష్‌కు, ప్రాంతాలతో సంబంధం లే కుండా, జనం బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. అభిమానుల తాకిడితో చేతులకు గాయాలైనా, భుజం నొప్పి బాధిస్తున్నా, అనివార్యమైన సందర్భాల్లో మినహా, ఇప్పటి వరకు విశ్రాంతి కోసమని, ఏ ఒక్కరోజూ యాత్రకు విరామం తీసుకోలేదన్నారు. అందరి అంచనాలను తలకిం దులు చేస్తూ, లక్షలాది ప్రజలు యువగళంలో భాగస్వాములై, తమ గొంతుకను విన్పిస్తున్నారని పేర్కొన్నారు. లోకేష్ అనుక్షణం జనంతో మమే కమవుతూ, తనను కలిసే వివిధవర్గాల ప్రజలు, చెప్పే సమస్యలను ఓపిగ్గా వింటూ, నేనున్నానన్న భరోసా ఇస్తూ, ముందుకు సాగుతున్నార న్నారు. 200రోజుల పాదయాత్రలో యువనేత లోకేష్‌కు, 3813 వినతి పత్రాలు అందజేశారన్నారు. లక్షలాది ప్రజలను నేరుగా కలుసుకొని, వారి సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు.

– అధికారం కోసం అడ్డదార్లు

అధికారమే పరమావధిగా, రాజకీయ లబ్ధి కోసం అక్రమ మార్గంలో పయనిస్తున్నారని, వారికి భంగపాటు తప్పదని హెచ్చరించారు. అర్హులైన ఒక్క ఓటు తీసే అధికారం ఎవరికి లేదన్నారు. వలపర్లలో రాజకీయంగా ఎదుర్కోలేక, ఓట్లు తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలందరూ సంఘటితంగా తిప్పి కొట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, అర్హుల ఓట్లు తొలగించే హక్కు ఎవరికి లేదన్నారు. కావాలని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి, అధికారం కోసం ప్రయత్నించే వారికి, గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా అడ్డ దారు లు తొక్కే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. సోదరభావంతో కలిసిమెలిసి ఉన్న, పర్చూరు ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే, ఊరుకునేది లేదన్నారు. ప్రశాంతతకు మారుపేరైన పర్చూరులో ప్రజల మధ్య అలజడి సృష్టించి, గొడవలు పెట్టాలని, అధికారం ఉపయోగిం చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే గుణపాఠం తప్పదన్నారు.

– అడుగడుగున నీరాజనం...

సంఘీభావ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యాత్ర లో మహిళలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఎమ్మెల్యే ఏలూరికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. హారతులు ఇస్తూ, పూలు చల్లుతూ, తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్యచౌదరి, షేక్ షంషుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నాయుడు హనుమంత రావు, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, కంభంపాటి హనుమంతరావు, బషీర్, గుంటి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, జనా ర్ధన్, శ్రీనివాస్, సురేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రోడ్డా..? డంపింగ్ యార్డా..?

## మండల కేంద్రంలో వైరా- జగ్గయ్యపేట ప్రధాన రహదారి డంపింగ్ యార్డుగా దర్శనం



బోనకల్, సెప్టెంబర్ 01 ప్రజా పాలన ప్రతినిధి : మండల కేంద్రంలో వైరా- జగ్గయ్యపేట ప్రధాన రహదారి డంపింగ్ యార్డ్ లాగా దర్శనమిస్తున్నాయి. ఇది రోడ్డా?.. డంపింగ్ యార్డా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజల కు ఈ వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రజలు రోడ్లమీద రాకపోకలు సాగిస్తుండగా డంపింగ్ యార్డుగా మారిన ప్రాంతాలు దుర్వాసన వెదజల్లుతుంది. కొందరు గ్రామంలో ప్రధాన రహదారి రోడ్ల పక్కనే చెత్తను పడేసి ఆ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ గా మారుస్తున్నారు. అయినా సరే అధికారులు మాత్రం మాకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం.దీనికి తోడు ప్రైవేటు వ్యక్తులు సైతం ఇంటి నిర్మాణ వ్యర్థాలను, కొబ్బరి బోండాల వ్యాపారులు, పాడైపోయిన కూరగాయలు, పగిలిపోయిన సీసా పెంకులు,చికెన్ సెంటర్ల వ్యాపారుల కోళ్ళ వ్యర్థాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాల వ్యర్థ పదార్థాలను ఈ ప్రధాన రహదారిపై పడేస్తుంటే సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. కంపు కొడుతున్న ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతన చూస్తున్నామని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలకు ఎటువంటి రోగాలు రాకూడదనే ఉద్దేశంతో ఊరికి చాలా దూరంగా ప్రభుత్వం డంపింగ్ యార్డులు నిర్మించడం జరిగిందన్నారు. కానీ బోనకల్ మండల కేంద్రంలో ఇందుకు వ్యతిరేకంగా వైరా- జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై కృష్ణ వైన్ సమీపంలో ప్రధాన రహదారులను కొందరు వ్యక్తులు డంపింగ్ యార్డులుగా మార్చేస్తున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని ప్రజలు అంటున్నారు. అరాకొరగా పడే వర్షాలకు ఈ వ్యర్థపదార్థాలు పూర్తిగా తడిసిపోయి ప్రజలు ఊపిరి పీల్చలేని విధంగా భయంకరమైన కంపు కొడుతున్నాయి. దీనికి తోడుగా రోగాల బారిన పడే అవకాశం మెండుగా ఉన్నా యని ఈ రహదారిపై నిత్యం ప్రయాణం కొనసాగిస్తున్న ప్రజలు వారి గోడును వెళ్ళబుచ్చారు. దుర్గంధం వెదజల్లుతున్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకునే అధికారులు లేరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డులుగా మారిన ప్రాంతాలలో వ్యవసాయ రైతులు పొలాల్లో పనులు చేసుకోవాలంటే దుర్వాసనకి లోనై రోగాల బారిన పడుతున్నారు. ఇలా రోడ్ల వెంబడి వ్యర్థ పదార్థాలను వేయడం వల్ల రోడ్లు కుచించుకుపోతున్నాయి. తద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. అధికారులు ఈ సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఈ ప్రధాన రహదారిని డంపింగ్ యార్డులుగా మారుస్తున్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోని ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# గడపగడపకు బీఎస్పీ జెండా ఎగరాలి

## ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నా: బిఎస్‌పి నాయకులు చెరుకూరి రాజు





ఇబ్రహింపట్నం ఆగస్టు 31 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బహుజన యువగలం అనే కార్యక్రమాన్ని బీఎస్పీ జిల్లా నాయకులు చెరుకూరు రాజు నాయకత్వంలో ఇంటింటికి పరిచయ కార్యక్రమం చేయడం జరిగింది. అందులో భాగంగా కప్పాడు గ్రామంలో పేద ప్రజల కష్టాలను వారి సమస్యలను బహుజన యువగలం సభ్యులు తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా ప్రధాన సమస్యలు ఇప్పటికీ పేద వర్గాల ప్రజలకి కనీస అవసరాలు అయినటువంటి ఇల్లు లేదు వారు బ్రతకడానికి పనిలేదు అనారోగ్యానికి గురై అవస్థలు తీస్తున్న పరిస్థితులు కనిపిస్తా ఉన్నాయి అదేవిధంగా కప్పాడు గ్రామంలో ఉన్నటువంటి సర్పంచ్ పేద వర్గాల అభివృద్ధి గురించి గానీ పట్టించుకునే పరిస్థితి కనపడట్లేదు ఈ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఉన్నటువంటి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పక్క గ్రామమే కప్పాడు కానీ ఎమ్మెల్యే ఏ రోజు గ్రామాన్ని సందర్శించలేదు ప్రజల బాగోగులు తెలుసుకోలేదు మేము వెళ్లి ప్రజలను పలకరిస్తే వారి కన్నీటి వెంబడి కన్నీళ్లు కారుతున్నాయి వారి నోటి వెంబడి కష్టాలే వస్తున్నాయి తప్ప ఒక్కరు కూడా సంతోషంగా ఉన్నామని చెప్పట్లేదు ఒక్క పథకం కూడా వారికి అందట్లేదు అని చెబుతున్నారు దళిత బంధు కూడా వారి బినామీలకు వారి అడవుల్లో మడుగులు వచ్చే వాళ్లకు మాత్రమే ఇస్తున్నారు కనీసం గృహలక్ష్మి పేరు మీద ఇచ్చే అప్లికేషన్లను కూడా లేకుండా రెండు మూడు రోజుల సమయం పెట్టి కాలయాపన చేశారని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు ఇలాంటి దుర్భర పరిస్థితులలో మీ కష్టాలను అర్థం చేసుకోవడానికి మీ సమస్యలకు పరిష్కారం చూపడానికి బహుజన్ సమాజ్ పార్టీ మీకు అండగా ఉంది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో గొప్పగా ప్రజల తరఫున పోరాటం చేస్తున్నటువంటి ఏకైక పార్టీ మహనీయుల ఆశయాల అందిపుచ్చుకున్నటువంటి బహుజన సమాజ్ పార్టీ మీ బతుకులను మార్చడానికి మీ దగ్గరికి వస్తుంది కావున ప్రజలు ఎంతో గొప్పగా ఆదరిస్తున్నారు ఈ ఆదరణ ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీదే అధికారం అని మేము విశ్వసిస్తా ఉన్నాం. ఈ బహుజన యువగలం కార్యక్రమం ద్వారా ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని సమస్యలను ప్రజల దృష్టికి అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కూడా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంది ఎక్కడ ఏ నష్టం జరిగినా ఏ కష్టం వచ్చినా అక్కడ మీకు ఏ సమస్యలు ఉన్నా దయచేసి బహుజన యువకులన్నీ సంప్రదించండి కచ్చితంగా అది మిమ్మల్ని కాపాడుతుంది మీకు అండగా ఉంటుంది మీకు రక్షణ కల్పిస్తుంది అది ఏ సమస్య అయినా ఉండొచ్చు. బహుజన యువ గళం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చెరుకూరి రాజు పాల్గొన్నారు ప్రశాంత్ అధ్యక్షతన దయాకర్, జీవన్ సుమన్, రాజేష్ ,ప్రభు, శివ , చిరంజీవి భరత్ రాజ్ అనిల్ రాకేష్ కుమార్, బంటి,వంశీ, సుభాష్, పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవంలో కానరాని దళిత సంఘ నాయకులు



శంకరపట్నం సెప్టెంబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో సర్పంచ్ దాసరపు భద్రయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనం, అస్పృశ్యత, కుల వివక్షత అనే అంశాలపై చర్చించారు. గ్రామంలో కులవివక్షత, అంటరానితనం లాంటివి ఏమీ లేవని ప్రజలు అధికారులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జోగినపల్లి అనుపమ, ఆర్.ఐ లక్ష్మారెడ్డి, ఎఎస్ఐ సుధాకర్ పంచాయతీ కార్యదర్శి చవన్ లాల్ తదితరులు పాల్గొన్నారు. ఇలా కొద్దిమంది అధికారులతో నామమాత్రంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు కానరాకపోవడం గమనార్హం. పదవుల కోసం పోటీపడే సంఘ నాయకులు, దళితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమాల్లో అనగారిన వర్గాల ప్రజల సమస్యలు, ముఖ్యంగా దళితుల ఆత్మగౌరవ సమస్యలు లేవనెత్తే అంబేద్కర్ సంఘాల కమిటీ సభ్యులు ఒక్కరు కూడా లేకపోవడంతో, వీరి పదవులు వారి వారి స్వప్రయోజనాలకు, సమాజంలో హోదాలను పెంపొందించుకోవడానికి, రాజకీయ భవితవ్యానికి పునాదిగా మాత్రమే వాడుకుంటున్నారన్న అపవాదు లేకపోలేదు. శాలువాలు కప్పుకోవడానికి మాత్రమే ఆసక్తి కనబరిచే ఈ అంబేద్కర్ సంఘాల నాయకులు, దళిత రత్నలు, రాబోవు రోజుల్లోనైనా ఇలాంటి కార్యక్రమాలకు హాజరై, అనగారిన వర్గాల అభ్యున్నతికి, దళితుల శ్రేయస్సు కొరకు పాటుపడాలని ప్రజలు, దళితులు కోరుకుంటున్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాల్సిందే



మధిర సెప్టెంబరు ఒకటి ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో. పి. ఆర్ టి యు ఆధ్వర్యంలోపాఠశాలల్లో నిరసనల అనంతరం మధిర మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ పి పి.మురళి కి వినతి పత్రం అందజేత నేడుసెప్టెంబర్ నూతన పెన్షన్ విధానం అమలులోకొచ్చిన రోజు కాబట్టి లిపెన్షన్ విద్రోహదినం గాలి పాటిస్తూ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తం గా చేపట్టిన ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం జిల్లాలో, మండలం లో విజయవంతం అయిందని జిల్లా ప్రధాన కార్యదర్శిఆర్.రంగారావు పేర్కొన్నారు.లినేడు ఉపాధ్యాయులందరులినల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై సిపిఎస్ రద్దు చేయాలనిలి నినదిస్తూలి తమ నిరసన తెలియజేశారని,ఉపాధ్యాయులను లిఆందోళనకు,అభద్రతకులి గురిచేస్తున్న లినూతన పెన్షన్ విధానాన్నిలి రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికే అనేక రాష్ట్రాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తెచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకులం గా స్పందిస్తుందని ఆశిస్తున్నామని లేకుంటే పి ఆర్ టి యు ఆధ్వర్యం లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.పాఠశాలల్లో నిరసనల అనంతరం పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యం లో మధిర తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ పిమురళి కి వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమం లో రాష్ట్ర బాధ్యులు కోట.జయరాజు జిల్లా బాధ్యులు ఆర్.బ్రహ్మ రెడ్డి,కొమ్ము.శ్రీనివాసరావు నాయకులుబూస.కోటేశ్వరరావు, కొలగాని.ప్రసాదరావు,తుమాటి.కృష్ణారెడ్డి, సిహెచ్.సత్యనారాయణ రెడ్డి పిల్లి.నరసింహారావు, మర్రి.కృష్ణయ్య, ఎల్ ,అప్పారావు,తెల్ల మేకల..శ్రీనివాసరావు, ఎం బాబురాజ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పోషకాహార వారోత్సవాలు..



తల్లాడ, సెప్టెంబర్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడలోని 4వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హబీబున్నీషా గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాల గురించి వివరించారు. ఆకుకూరలు, పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, వీటివల్ల ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, టీచర్ రోహిణి, ఆయా సత్యవతి, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మహామ్మాయి దేవత ఆశీస్సులతోనే..



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : మహామ్మయి దేవి గుడిలో ఈ శుక్రవారం పొట్టి. చంద్రకళ-నరసింహా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు జరిపి అన్నదాన అనంతరం గుడి సమస్యల పరిష్కారం గురించి మీడియాతో మాట్లాడిన అన్నదాన ప్రభువు పొట్టి నరసింహా మందిర పరిరక్షణ సమితి సభ్యులు పొట్టి శ్రీనివాస్ ప్రతి శుక్రవారం పూజలు జరపడం ఆనందంగా ఉందన్నారు భక్తుల ను మీడియా ప్రశ్నించగా అతిపురాతన గుడి ఎంతో ప్రత్యేకత ఉన్న ఈ మందిరం చుట్టుపక్కల 20 గ్రామాలలో ప్రజలు అమ్మవారి ఆశీస్సుల తో బ్రతికిన వారే కాబట్టి ఈ రోజు అన్నదానం, పూజల తో గుడి కళ కళ లాడటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ నారని నరసింహా గౌడ్ ఎక్స్ చైర్మన్ పోతురాజు. నరసింహా , నవీన్ గౌడ్, కొత్త కృష్ణ గౌడ్, వి.యాదగిరి ,కొయ్యడ. శ్రీనివాస్, వై. మల్లేష్ పాల్గొన్నారు

## ఘనంగా భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పుట్టినరోజు




మధిర సెప్టెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ వృద్ధాశ్రమంలో శుక్రవారం మున్సిపాలిటీ లో భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనాధ వృద్ధుల మధ్య కేకుని కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకురాలు హరిణి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో స్పందించి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత,వేమిరెడ్డి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూతనిచ్చిన డా.రాజా రమేష్



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : మందమర్రి మండలం లోని బొక్కల గుట్ట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫాస్టర్ బంటు తిమోతి (సత్యనారాయణ) కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు డా.రాజా రమేష్ యాభై కిలోల బియ్యాన్ని అందించి చేయూతనిచ్చారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి భార్య తన భర్త మరణంపై పలు అనుమానాలు ఉన్నాయని అనుమానం వ్యక్తి పరచగా చట్టపరమైన న్యాయం జరిగేలా సహకరిస్తామని, అతడి పిల్లల చదువుకు అన్ని విధాల తోచిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఆసంపల్లి తిరుపతి తన్నీరు శ్రీకాంత్ దొడ్డి ప్రశాంత్ రంజిత్ జిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పులపు సురేష్ భూతగడ్డ రమేష్ హరీష్ ప్రభాకర్ హరి శ్రీకాంత్ హరినాథ్ రాము ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీపడే కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్



లక్షెటిపేట , సెప్టెంబర్ 01, ప్రజాపాలన.: మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు పరిధిలో చాలా కాలంగా పెండింగ్ లో ఉండి ఇరువైపులా రాజీపడే అవకాశం ఉన్న కేసులు జాతీయ మెగాలోక్ అదాలత్ లో పరిష్కారం జరిగేలా న్యాయవాదులు పోలీస్ అధికారులు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ కోరారు. లక్షెటిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు హాలులో శుక్రవారం న్యాయవాదులు పోలీసు అధికారులతో న్యాయమూర్తి వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 9న కోర్టు ఆవరణలో నిర్వహించనున్న లోక్ అదాలత్ లో పరిష్కరించబడే కేసుల గురించి చర్చించారు. కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొనే అవకాశం కల్పించాలని జడ్జి కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ ఏజీపీ జి.పద్మ సీఐ కృష్ణ ఎస్సైలు లక్ష్మణ్ ప్రసాద్ సతీష్ న్యాయవాదులు కర్రె లచ్చన్న గోవిందరావు అక్కల శ్రీధర్ తిరుపతి స్వామి నళిని కాంత్ వేల్పుల సత్యం తాజోద్దిన్ కుడెల్లి అశోక్ గణేష్ వర్మ వినీత ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార భద్రత గోప్యత.. ప్రతి పౌరుడి ప్రథమ కర్తవ్యం

హైదరాబాద్ ( మీర్ పేట్): స్థానిక తీగల కృష్ణా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో ఆన్‌లైన్ సోషల్ నెట్‌వర్క్‌లలోని గోప్యత భద్రతా సమస్యలు అనే అంశం పై రెండు రోజుల అంతర్జాతీయ సెమినార్ ప్రారంభమైంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ వారి సహకారంతో సెమినార్ ఏర్పాటు చేయడమైనది. రెండు రోజుల సెమినార్ ను సిడిఎఫ్టి చీఫ్ సైంటిస్ట్ డా ఆకాష్ రంజన్ ప్రారంభిస్తూ – టెక్నాలజీని అందిపుచ్చుకోవడం లో ఇప్పుడిప్పుడే భారత్ పుంజుకుంటోంది. మెరుగైన మానవ వనరులు, సైబర్ సెక్యూరిటీ విషయంలో మన దేశం దూసుకెళ్తోంది. అయితే ఇతర దేశాలతో పోలిస్తే సైబర్ సామర్థ్యం విషయంలో మన దేశం వెనుకంజలోనే ఉందని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ అనే సంస్థ తేల్చింది. సైబర్ సామర్థ్యం విషయంలో భారత్ వ్యూహం కేవలం ప్రాథమిక స్థాయిలోనే ఉందని అన్నారు . ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కంప్యూటర్‌లను ఉపయోగించి సైబర్ నేరస్థులు బహుళ కంప్యూటర్‌లు, నెట్‌వర్క్‌లకు వ్యతిరేకంగా దాడి చేయటాన్ని సైబర్ అటాక్ అంటాము. సైబర్ దాడి హానికరమైన రీతిలో కంప్యూటర్‌లను నిలిపివేయవచ్చు,




డేటాను దొంగిలించవచ్చు లేదా ఇతర దాడులకు లాంచ్ పాయింట్‌గా ఉల్లంఘించిన కంప్యూటర్‌ను ఉపయోగించవచ్చు. మాల్వేర్, ఫిషింగ్, ర్యాన్సమ్వేర్ , డైనైల్ ఆఫ్ సర్వీస్, ఇతర పద్ధతులతో సహా సైబర్ దాడిని ప్రారంభించడానికి సైబర్ నేరస్థులు వివిధ పద్ధతులను ఉపయోగిస్తారు. ప్రపంచం ఇప్పుడు 5వ తరం సైబర్–దాడిని ఎదుర్కొంటోంది – సైబర్ మహమ్మారి యొక్క స్పష్టమైన లక్షణాలతో కూడిన అధునాతనమైన, బహుళ–వెక్టార్ దాడి గురించి తీసుకుంటున్నామ న్నారు. డాక్టర్ ఎం. సురేష్ బాబు, మాట్లాడుతూ చాల కంపెనీలు ప్రభుత్వ కార్యాలయాలు తమ కంప్యూటర్‌లలో సాధారణ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌గా కనిపించిన వాటిని డౌన్‌లోడ్ చేస్తున్నాయి, కానీ వాస్తవానికి ఇది ట్రోజన్ హార్స్. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ల యొక్క సాధారణ ఐటీ అభ్యాసాన్ని ఉపయోగించడం ద్వారా, దాడి చేసేవారు సంస్థ యొక్క గోప్యత సమాచారాన్ని తస్కరించడం జరుగుతుందని తెలిపారు. ర్యాన్సమ్వేర్ దాడుల వలన చిన్న స్థానిక ప్రభుత్వ సంస్థలు బాధితులయ్యాయి. క్లౌడ్ కంప్యూటింగ్, క్లౌడ్–ఆధారిత సబ్‌స్క్రిప్షన్ సేవలు మొబైల్ పరికరాల సర్వవ్యాప్తితో డిజిటల్ పరివర్తన సాంప్రదాయ నెట్‌వర్క్ పరిధులను నాశనం చేస్తోందన్నారు. సి డాక్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ఎం . జగదీష్ బాబు మాట్లాడుతూ మాల్వేర్ మొత్తం, ర్యాన్సమ్వేర్ మొబైల్ క్లౌడ్ మాల్వేర్‌లలో గ్లోబల్ సైబర్ అటాక్ ట్రెండ్‌లను చెక్ పాయింట్ రీసెర్చ్ ఈ సంవత్సరాంతంలో సైబర్ దాడుల పట్ల విశ్లేషణను అందిస్తుంది. షాడో హామర్ దాడిలో, దాడి చేసేవారు అసూస్ లైవ్ అప్‌డేట్ యుటిలిటీలో హానికరమైన కోడ్‌ను అమర్చి, తద్వారా మిలియన్ల కొద్దీ రిమోట్ కంప్యూటర్‌లలో బ్యాక్‌డోర్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి వారిని అనుమతించారు. సిడాక్ జాయింట్ ఇంద్రవేణి మాట్లాడుతూ ఫిషింగ్ అనేది ఒక ప్రసిద్ధ సైబర్ అటాక్ టెక్నిక్, అధునాతన సామాజికంగా రూపొందించబడిన ఎగవేత పద్ధతులు ఎక్కువ ఫ్రీక్వెన్సీతో ఇమెయిల్ భద్రతా పరిష్కారాలను దాటవేస్తున్నాయి. ఎవాసివ్ ఇమెయిల్ స్కామ్‌లలో ఎన్‌కోడ్ చేసిన ఇమెయిల్‌లు, ఇమెయిల్ బాడీలో పొందుపరిచిన సందేశం యొక్క చిత్రాలు, అలాగే హెచ్టిఎంఎల్ క్యారెక్టర్ ఎంటిటీలతో సాదా వచన అక్షరాలను మిళితం చేసే సంక్లిష్టమైన అంతర్లీన కోడ్ ఉంటాయి. 2018తో పోలిస్తే 50% కంటే ఎక్కువ పెరుగుదలతో బ్యాంకింగ్ మాల్వేర్ విజయవంతంగా మొబైల్ సైబర్ రంగంలోకి చొరబడింది. బ్యాంకుల మొబైల్ అప్లికేషన్‌ల పెరుగుతున్న వినియోగానికి సంబంధించి, బాధితుల బ్యాంక్ ఖాతాల నుంచి చెల్లింపు డేటా, ఆధారాలు, నిధులను దొంగిలించే సామర్థ్యం ఉన్న మాల్వేర్ ముప్పుగా మారిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకట మురళీ మోహన్ మాట్లాడుతూ విస్తారమైన వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, డేటాను దుర్వినియోగం కారణంగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సోషల్ నెట్‌వర్క్‌లు భారీ మొత్తంలో వ్యక్తిగత సమాచారాన్ని నిల్వ చేస్తాయి, వాటిని హ్యాకర్లకు ఆకర్షణీయమైన లక్ష్యాలుగా మారుస్తున్నారు. డేటా ఉల్లంఘనలు వినియోగదారు పేర్లు, పాస్‌వర్డ్‌లు, ఇమెయిల్ చిరునామాలు మరిన్నింటితో సహా వినియోగదారు డేటా బహిర్గతం కావడానికి దారితీయవచ్చు. సోషల్ నెట్‌వర్క్‌లు కంటెంట్ ప్రకటనలను వ్యక్తిగతీకరించడానికి వినియోగదారు డేటాను సేకరిస్తాయి. అయినప్పటికీ, ఇది టార్గెటెడ్ అడ్వర్టైజింగ్, మానిప్యులేషన్ అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ తీగల కృష్ణ రెడ్డి గారు ప్రసంగిస్తూ కళాశాలలో సామాజిక అంశాల పట్ల చొరవ చూపడం అభినందించతగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో సైబర్ సెక్యూరిటీ పై ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచనున్నట్లు తెలిపారు. కళాశాల కార్యదర్శి డా హరినాథ్ రెడ్డి సొసైటీ కోశాధికారి శ్రీ అమరనాథ్ రెడ్డి తదితరులు ప్రసంగించారు

## పల్లా తనయుడిపై చర్యలు తీసుకోండి: ముఖ్యమంత్రికి బాధితుల విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): పేద మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసిన స్థలాలను తమ ఆధీనంలోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న పల్ల తనయుడు అనురాగ్ పై చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం శ్రీ సాయిబాబా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు, జంపని శివయ్య, సయ్యద్ బడే సాబ్, కే. నరసింహ, శ్రీనివాస్, చిరంజీవి తమ గోడును మీడియా ముందు వెళ్లబోసుకున్నారు. బీబీనగర్ మండలం నెమరు గోముల గ్రామంలోని సర్వేనెంబర్లు 154,155, 157లలోని 16 ఎకరాల భూమిని ఆనాటి జీపీఏ హోల్డర్ మహమ్మద్ కాజా పాషా లేఅవుట్ చేసి విక్రయించారని తెలిపారు. 200 గజాల చొప్పున తాము కొనుగోలు చేసిన తమ స్థలాలు పలువురు చేతులు మారిన అనంతరం అధికార బలంతో రాజేశ్వర్ రెడ్డి తన తనయుడి పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. సదరు స్థలాన్ని తనఖా పెట్టి సుమారు నాలుగు కోట్ల రూపాయలను ఋణంగా పొందినట్లు తమకు సమాచారం ఉందని అన్నారు. ఇలా పేదల భూములను అన్యాయంగా స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదని వాపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ధర్మసాగర్ పాఠశాల






చేవెళ్ల సెప్టెంబర్ 1 (ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో ప్రహరీ గోడ లేక పాఠశాల లో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, గతంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఒక చిన్న నూతన భవనాన్ని నిర్మించినప్పటికి లోపల పెయింటింగ్ ఎలక్ట్రిక్ సదుపాయాలు లేక అసంపూర్ణంగా మిగిలి పోయాయని స్కూల్ ప్రహరీ గోడ లేకపోవడం తో రాత్రి వేళల్లో స్కూల్ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి అని గ్రామస్థులు వాపోతున్నారు.గతంలో పలుమార్లు ఆయనకు ఈ విషయం గురించి విన్నవించుకున్న కూడా పట్టించుకోలేదు అని ప్రహరీ గోడ లేకున్నా ఫెన్సింగ్ కు అయ్యే ఖర్చు భరించడానికి స్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇతర దాతలు ముందుకొస్తున్నప్పటికి అనుమతి లభించడం లేదు అని గ్రామస్థులు చెప్తున్నారు. కావున ధర్మసాగర్ (కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్వగ్రామం) లో చిన్న చిన్న పిల్లలు చదివే ప్రైమరీ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు కలుగ చేసుకొని తగిన చర్య తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం: టిడిపి



మధిర సెప్టెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కేసీఆర్ ప్రభుత్వం హామీల అమల్లో ప్రభుత్వ వైఫల్యం చెందిందని టిడిపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వెంకటేశ్వర వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ యస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు విమర్శించారు. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశాలను అనుసరించి, ఎన్నికల హామీలైన దళితులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి నిరుద్యోగులైన యువకులకు 3016 నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, తదితర హామీల అమలులో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షలకు పైగా పేదలు డబల్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మూడు లక్షల ఇల్లు నిర్మిస్తామని చెప్పడం దారుణమని, పునాదుల్లోనే కొన్ని వదిలేసారని, కొన్నిచోట్ల పూర్తి అయిన ఇళ్లను కూడా కేటాయించకుండా ఎన్నికలు ముందు వరకు ఆపుతున్నారని, సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఐదు నుంచి ఆరు లక్షల ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకంలో మూడు లక్షల ఇస్తామని అది కూడా దరఖాస్తు చేయడానికి మూడు రోజుల సమయం ఇవ్వడం ఎంతవరకు సమంజమని దుయ్యబట్టారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నందున కొత్త కొత్త తాయిలాలు ప్రకటించి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయటానికి తెర లేపిందని తెలిపారు. తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు 3016/– భృతి కల్పించాలని, రైతులకు వడ్డీతో సహా పూర్తి రుణమాఫీ వర్తింపచేయాలని, ఎన్నికల్లో యిచ్చిన వాగ్దానాలను అమలుచేయాలని వారు డిమాండ్ చేసారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు పాశం రామనాథం, కోటేశ్వరరావు, నాయకులు యడవల్లి నాగభూషణం, ఆశీర్వాదం, సురేష్, జమ్ముల కోటేశ్వరరావు, ఐటిడిపి బాధ్యులు అనుమోలు సతీష్, యర్రం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జీవించే హక్కు అందరిదిఎయిడ్స్ పై అవగాహన

### మనఅందరిదిఆశ మిత్ర లంకా కొండయ్య




మధిర రూరల్ సెప్టెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరూ జీవించే హక్కు అందరిదిఆశా మిత్ర వారి ఆధ్వర్యంలోతెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతీ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జిల్లా ఎయిడ్స్ లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారిణి డా ప్రవీణ ఆదేశాలు మేరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలు హై రిస్క్ గ్రూపు ప్రాంతాల్లో చేపట్టే విధంగా ఈ రోజు పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పీహెచ్ సి ఎయిడ్స్ లెప్రసీ నోడల్ అధికారి లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో దెందుకూరు రోడ్డులో ఉన్న వైకుంఠం కోల్డ్ స్టోరేజ్ లో పని చేస్తున్న శ్రీ కాకుళం కూలీ సహోదరులకు సంపూర్ణముగా హెచ్ఐవి ఎయిడ్స్ దాని ప్రభావం వ్యాది లక్షణాలు నివారణ మార్గాలు గురించి వివరించి ఎయిడ్స్ చిత్రపటాల ద్వారా అవగాహన పరిచి ప్రతి యువత హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్గి ఉండాలి అని స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేసుకొనుటకు బిడియ పడకుండా ముందుకు రావాలి అని సూచించారు అనంతరం కొండయ్య చిరుగా వ్యాధులకు చికిత్స చేసే తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వైకుంఠం కోల్డ్ స్టారేజ్ యజమాన్యం సూపర్ వైజర్ సిబ్బంది అక్కడ పని చేసే కూలీలు వివిధ గ్రామాలు నుండి వచ్చిన రైతు సోదర్లు పాల్గొన్నారు.

## హిటాచి మనీ స్పాట్ ఏటీఎం ప్రారంభం

### ప్రారంభించిన వైఎస్ ఎంపిపి గుగులోత్ రమేష్



బోనకల్, సెప్టెంబర్ 01 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బిల్లా విశ్వనాథం కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి మనీ స్పాట్ ఏటీఎంను శుక్రవారం ప్రారంభించారు. ఈ మనీ స్పాట్ ఏటీఎంను మండల వైఎస్ ఎంపిపి గుగులోత్ రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు ప్రజలు అందడం సంతోషకరమన్నారు. బోనకల్ మండల కేంద్రం రాగల రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు విద్య, వైద్యం, ఇతరత్ర మెరుగైన సౌకర్యాలు మండల కేంద్రంలో అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిల్లా విశ్వనాథం, సిఐటియూ మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు, గుడ్డురి వెంకటేశ్వర్లు, రేగళ్ల వీరయ్య, షేక్ ఖాదర్ బాబు, గుంటి శ్రీను, వత్సవాయి టిడిపి మండల అధ్యక్షులు చిట్టూరి రమేష్, వత్సవాయి గ్రామ మాజీ సర్పంచ్ వడ్లమూడి రాంబాబు, సోసైటి మాజీ ఛైర్మన్ నెల్లూరి శ్రీనివాసరావు, ఎటీఎం యాజమాన్యం కట్టా కిరణ్, సాయి మణికంట, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో పోషకాహార వారోత్సవాలు..



తల్లాడ, సెప్టెంబర్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో 4వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హబీబున్నీషా గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాల గురించి వివరించారు. ఆకుకూరలు, పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, వీటివల్ల ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, టీచర్ రోహిణి, ఆయా సత్యవతి, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## భార్గవ్ ను ఆశీర్వదించిన మట్టా రాగమయి..



తల్లాడ, సెప్టెంబర్ 1 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన దొబ్బల చంద్రశేఖర్ కుమారుడు భార్గవ్ వివాహం జరిగింది. ఈ వివాహానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకురాలు మట్టా రాగమయి హాజరై వరుడు భార్గవ్ కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దీవెల వెంకటేశ్వరరావు, దిరిసాల సత్యనారాయణ, కటికి కిరణ్ ,కరివేల ప్రకాశరావు, వడ్డే రామారావు, మహబూబ్ పాషా, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోషఫ్, రాయల గోవింద రావు, పొన్నం కృష్ణయ్య, దమ్మాలపాటి ప్రకాశరావు ఉన్నారు.

## యాచకునికి సపర్యాలు చేసిన ఎన్జీవో శ్రీనివాస్..



తల్లాడ, సెప్టెంబర్ 1 (ప్రజా పాలన న్యూస్ ): తల్లాడ పట్టణంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని ఓ బాటాచారి జుట్టు, గెడ్డం విపరీతంగా పెంచుకుని దుబ్బ పట్టి మాచిపోయిన చినిగిన దుస్తులతో అనారోగ్యంతో బాధపడుతూ వణుకుతూ సంచరిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన మారత్తమ్మ సేవ సంస్థ నిర్వాహకులు ఎన్జీవో ఇసనపల్లి శ్రీనివాస్ ఆ యాచకునికి శుక్రవారం సపర్యలు చేశారు. గడ్డం కొరికించి స్నానం చేయించి నూతన వస్త్రాలు వేసి భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్జీవో శ్రీనివాసును పట్టణవాసులు, స్థానికులు అభినందించారు. మథర్ థెరిస్సా హెల్పింగ్ హెండ్స్,,వారీ సహాయ సహకారాలతో యచకుడుని శుద్ధి చేసి స్నానం చేపించి వస్త్రములు ధరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఇస్నపల్లి శ్రీనివాసరావు, పనేంద్ర బాబూ, యర్రబ్బయ్, నాగేశ్వర రావు, మరియమ్మ, రాము, రాజూ, మురళీ, సతీష్, రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే వ్యాపా రస్తులు, అన్నదాతలు పాల్గొన్నారు.




## షారుఖ్ తో క్రేజీ మూమెంట్స్ షేర్ చేసుకున్న అనిరుద్.!




ప్రస్తుతం బాలీవుడ్ సహా సౌత్ ఇండియా సినిమా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ పాన్ ఇండియా సినిమానే "జవాన్". బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ చిత్రం లేటెస్ట్ ట్రైలర్ తర్వాత మరింత హైప్ ని తెచ్చుకుంది. ఇక ఈ అవైటెడ్ సినిమాకి ఇంత హైప్ రావడంలో మరో కారణం సంగీత దర్శకుడు అనిరుద్ కూడా అని చెప్పాలి. పాటలు పక్కన పెడితే నేపథ్య సంగీతం అనిరుద్ అదరగొట్టేసాడు. ఇక లేటెస్ట్ గా కోలీవుడ్ లో జరిగిన భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో షారుఖ్ తో కలిసి అనిరుద్ చేసిన రచ్చ కూడా మంచి వైరల్ గా మరగా తన సోషల్ మీడియా ద్వారా అయితే అనిరుద్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ లు షేర్ చేసాడు. మరి ఆ ఈవెంట్ తో షారుఖ్ తో కలసి చేసిన క్రేజీ మూమెంట్స్ మరియు వీడియో, పిక్స్ ని షేర్ చేసి కింగ్ సైజ్డ్ లవ్ అంటూ షారుఖ్ పై గౌరవం ప్రేమని వ్యక్తం చేశాడు. దీనితో ఈ ఫోటోలు వీడియో వైరల్ గా మారాయి.

## రాజమౌళి ఇంకా ఖుషి దగ్గరే!



టాలీవుడ్ టాప్ డైరెక్టర్లలో రాజమౌళి ఒకరు. అసలు టాలీవుడ్ కీర్తిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత ఆయనది. బాహుబలితో దేశ వ్యాప్తంగా తమ సత్తా చాటిన ఆయన, ఇక ఆర్ఆర్ఆర్ తో ఏకంగా గ్లోబల్ స్థాయికి ఎదిగారు. అంతేకాదు, ఓ తెలుగు సినిమాలోని పాటకు ఆస్కార్ వచ్చేలా చేయగలిగారు. అందుకే, ప్రతి ఒక్క నటుడు రాజమౌళితో ఒక్క సినిమాలో నటించే అవకాశం వచ్చినా చాలు అని ఆశపడుతూ ఉంటారు. ఆర్ఆర్ఆర్ కంటిన్యూస్ రెండు సంవత్సరాలు పాటు శ్రమించిన ఆయన ప్రస్తుతం ఫ్రీ గా ఉన్నారు. దీంతో, సరదాగా భార్యతో కలిసి సమయాన్ని ఆస్వాదిస్తున్నారు. తాజాగా శివా నిర్వాణ దర్శకత్వంలో సమంత, విజయ్ దేవర కొండ జంటగా నటించిన ఖుషీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాను రాజమౌళి వీక్షించారు. ప్రసాద్ ఐమ్యాక్స్ లో భార్య రమా రాజమౌళి, ఇతర సినీ ప్రముఖులతో కలిసి ఆయన ఖుషీ మూని ఆస్వాదించారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. నిజానికి రాజమౌళి ఈపాటికి బిజీ అయిపోవాలి. ఆర్ఆర్ఆర్ తర్వాత మహేష్ బాబుతో సినిమా తీస్తున్నట్లు ఎప్పుడో ప్రకటించారు. ఈ మూవీ ఎప్పుడో మొదలవ్వాల్సింది. కానీ, మహేష్ గుంటూరు కారం ఇంకా షూటింగ్ పూర్తి కాలేదు. అది పూర్తయితే తప్ప, మహేష్ ఈ సినిమా పై ఫోకస్ పెట్టడు. ఒక వేళ గుంటూరు కారం పూర్తయినా, రాజమౌళికి నచ్చినట్లుగా మహేష్ తన బాడీని మార్చుకోవాల్సి ఉంటుంది. అలా మార్చుకున్న తర్వాత వర్క్ షాప్ తో రాజమౌళి మూవీ మొదలుపెట్టే అవకాశం ఉంటుంది. ఇక, ఒక్కసారి రాజమౌళి సినిమా మొదలు పెట్టాడు అంటే, అది పూర్తయ్యే వరకు మరే విషయాన్ని పట్టించుకోరు. ఇప్పుడంటే, సినిమా మొదలుపెటట్లేదు కాబట్టి, ఇదిగో ఇలా సినిమాలు చేస్తున్నాడు. ఇదిలా ఉండగా, ఇటీవల రాజమౌళి ఓ యాడ్ షూట్ చేశారు. ఆ యాడ్ లో ఆయన మునుపెన్నడూ చూడని విధంగా చాలా స్టైలిష్ గా కనిపించడం విశేషం. ఆ ఫోటోలు, వీడియోలు నెట్టింట విపరీతంగా వైరల్ చేశాయి. ఆ లుక్ లో రాజమౌళిని చూసి హీరోలా ఉన్నారంటూ అందరూ కామెంట్స్ చేశారు.

## స్టార్ట్ అయిన "గుడుంబా శంకర్" రచ్చ.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అయితే ఇప్పుడు మంచి హై లో ఉన్నారు అని చెప్పాలి. ఓ పక్క తన సెన్సేషనల్ ప్రాజెక్ట్ "ఓజి" నుంచి అప్డేట్స్ హైప్ అలాగే ఇంకో పక్క తన వింటేజ్ చిత్రం "గుడుంబా శంకర్" రీ రిలీజ్ హంగామాతో పవన్ బర్త్ డే ని నెక్స్ట్ లెవెల్లో చేసుకుంటున్నారు. ఇక ఇదిలా ఉండగా నిన్నటి నుంచే గుడుంబా శంకర్ మేనియా అయితే ఇప్పుడు స్టార్ట్ అయ్యింది. హైదరాబాద్ క్రాస్ రోడ్స్ లో సహా పలు సింగిల్ స్క్రీన్స్ లో సినిమా షోస్ తో ఫ్యాన్స్ రచ్చ చేస్తున్న ఫోటోలు వీడియోలు అయితే ఇప్పుడు వైరల్ గా మారాయి. ఇక మళ్లీ ఈ సెప్టెంబర్ 2 నుంచి మళ్లీ షోస్ పడనున్నాయి. ఆరోజు పవన్ బర్త్ డే కావడంతో అయితే ఇక ఆరోజు మరింత స్థాయిలో రచ్చ ఉంటుంది అని ఎక్స్పెక్ట్ చెయ్యొచ్చు. ఇక ఈ చిత్రానికి వీర శంకర్ దర్శకత్వం వహించగా పవన్ స్క్రీన్ ప్లే అందించారు అలాగే మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని నాగబాబు నిర్మాణం వహించారు.

## జాతిరత్నాలు అనుదీప్ నయా అవతార్..



పిట్టగోడ అనే ఫ్లాప్ మూవీతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన అనుదీప్ .. ఆ తర్వాత 'జాతిరత్నాలు' సినిమాతో ఓవర్ నైట్ క్రేజీ డైరెక్టర్ గా మారిపోయారు. ఒక్క సారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యారు. ఇదే జోష్ లో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ తో 'ప్రిన్స్' అనే ద్విభాషా చిత్రం చేయగా అది బోల్తా కొట్టింది. అయితే దర్శకుడిగా ఉన్న ఆయన తనలోని మరో కొత్త కోణాన్ని బయటపెట్టేందుకు రెడీ అయిపోయారు. నటుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తన ఫన్నీ కామెడీ మాటలతో, ఇనోసెంట్ ఎక్స్ ప్రెషన్ తో పాపులర్ అయ్యారు అనుదీప్. ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో యాంకర్ల ముఖాల్లో ఓ క్వశ్చన్ మార్క్ రెయిజ్ చేయడం, షార్ట్ ఆన్సర్స్ చెప్పడం.. ఇలా రకారకాలుగా సోషల్ మీడియాలో బాగా హైలైట్ అయ్యారు. మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడాయన నటుడిగా మారారు. ఎన్టీఆర్ బావమరిది నటిస్తున్న నార్నె నితిన్ కొత్త సినిమా మ్యాడ్ లో ఓ పాత్ర పోషించారు. కాలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్ర టీజర్ తాజాగా రిలీజై ఆకట్టుకుంది. ఇందులో అనుదీప్ కాలేజు కుర్రాళ్లతో పాటు కనిపించి ఆకట్టుకున్నారు. అనుదీప్ కామెడీ టైమింగ్ ఓ రేంజ్ లో ఉన్నట్టు అర్థమవుతోంది. అనుదీప్ తన మార్క్ కామెడీతో బాగానే నటించారని అనిపిస్తోంది. అసలే అనుదీప్ ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులే నవ్వులు అన్న ప్రచారం కూడా ఉంది. మనం చాలా సార్లు ఇంటర్వ్యూలలో చూస్తూనే ఉన్నాం. చూడాలి మరి ఈ సారి నటుడిగా మారి తెరపై ఆయన ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇచ్చారనేది. ఒకవేళ ఈ చిత్రంలో అనుదీప్ కామెడీ బాగా పండితే.. తాను డైరెక్ట్ చేసే సినిమాలతో పాటు ఇతర చిత్రాల్లోనూ కనిపించే అవకాశం ఉంటుంది.

ఇకపోతే ప్రస్తుతం ఆయన ఏ చిత్రాన్ని డైరెక్ట్ చేయలేదు. ఇక మ్యాడ్ సినిమా విషయానికొస్తే.. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిత్రంలో నార్నె నితిన్, రామ్ నితిన్, సంతోష్ శోభన్ తమ్ముడు సంగీత్ శోభన్, గౌరీ ప్రియా రెడ్డి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సితారా, ఫ్యార్చ్యున్ ఫోర్ సంస్థలు సంయుక్తంగా కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ కథ మొత్తం కాలేజ్ చుట్టూనే తిరుగుతుందని అర్థమైంది. కాలేజీ గ్యాంగులు, సీనియర్ల ర్యాగింగ్, ప్రేమలు, కొట్లాటలు అన్నింటినీ తాజా ట్రైలర్ లో చూపించారు.

## మాస్ రాజా దమ్ దమ్ చేసేందుకు రెడీ..!





ధమాకా వాల్తేరు వీరయ్య రెండు హిట్లతో సూపర్ ఫాంలో ఉన్న రవితేజ ఆ తర్వాత వచ్చిన రావణాసుర సినిమాతో నిరాశ పరచాడు. ఈ సినిమా విషయంలో రవితేజ అంచనాలు తప్పాయి. సుధీర్ వర్మ డైరెక్షన్ లో తెరకెక్కిన రావణాసుర సినిమా తో హ్యాట్రిక్ మిస్ అయ్యాడు రవితేజ. ప్రస్తుతం టైగర్ నాగేశ్వరరావు సినిమా చేస్తున్నాడు మాస్ రాజా. వంశీ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై భారీ క్రేజ్ వచ్చేలా చేసింది. రవితేజ సరసన నుపుర్ సనన్ హీరోయిన్ గా నటిస్తున్న టైగర్ నాగేశ్వరరావు సినిమాకు జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఈ నెల 5న రిలీజ్ చేయనున్నారు. ఫస్ట్ సాంగ్ గా ఏక్ దమ్ ఏక్ దమ్ అనే మాస్ సాంగ్ రాబోతుంది. రవితేజ సినిమాల్లో సాంగ్స్ కూడా మాస్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తాయి. తన ప్రతి ఆల్బంలో అలాంటి సాంగ్స్ ఉండేలా చూసుకుంటాడు రవితేజ. ఈ క్రమంలో టైగర్ నాగేశ్వర రావు సినిమాలో కూడా ఏక్ ధం ఏక్ ధం అంటూ మంచి రెట్రో రొమాంటిక్ సాంగ్ తో వస్తున్నారు. ఏక్ ధం ఏక్ ధం సాంగ్ రిలీజ్ పోస్టర్ లో రవితేజ మాస్ లుక్ అదిరిపోయింది. హీరోయిన్ ని టీజ్ చేస్తూ రవితేజ యాటిట్యూడ్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తుంది. రిలీజైన పోస్టర్ లో నుపుర్ సనన్ థై షో అదిరింది. సో టైగర్ నాగేశ్వర రావు నిజమైన రూమర్స్ తో రూపొందిస్తున్న సినిమాగా స్టువర్టుపురం దొంగ టైగర్ నాగేశ్వర రావు కథతో వస్తుందని తెలుస్తుంది. సినిమా టీజర్ మేకింగ్ స్టామినా తెలియచేయగా సాంగ్ పోస్టర్ ఆడియన్స్ ని లాక్ అయ్యేలా చేస్తుంది. దసరా బరిలో దిగుతున్న టైగర్ నాగేశ్వరరావు సినిమాపై బజ్ ఓ రేంజ్ లో ఉంది. సినిమాతో రవితేజ స్టామినా పాన్ ఇండియా లెవ్ల్ లో చూపించాలని ఫిక్స్ అయ్యారు. రవితేజ కూడా ఈ సినిమా మీద ఫుల్ కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత రవితేజ ఈగల్ సినిమా చేస్తున్నాడు. అది కూడా 2024 సంక్రాంతికి వస్తుంది.

## డైనో "సలార్" మంత్ షురూ..!




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కించిన ఈ సినిమాపై ఇప్పుడు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరి దీనితో అయితే ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా అయితే ఎదురు చూస్తున్నారు.ఇక ఈ సినిమా అయితే ఈ సెప్టెంబర్ 28న రిలీజ్ కాబోతున్న సంగతి తెలిసిందే. మరి ఈ డేట్ ని అయితే ఎప్పుడో ఫతా ఏడాది ఆగస్టులో మేకర్స్ లాక్ చేశారు. మరి ఫైనల్ గా అయితే ఈ సెప్టెంబర్ నెల ఈరోజు నుంచి ఆరంభం కావడంతో ఫ్యాన్స్ ఇక ట్రైలర్ తో పాటుగా తమ డైనో "సలార్" స్టార్ట్ అయ్యింది అంటూ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ రచ్చ స్టార్ట్ చేశారు. దీనితో ఈ ట్యాగ్ వైరల్ అవుతుంది అలాగే చిత్ర యూనిట్ నుంచి కూడా ఓ అప్డేట్ ని అయితే వారు ఆశిస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989